TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక NAMASTHE BHARAT TELUGU DAILY

మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేదికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది.. అలాగే ప్రభుత్వ విభాగంలో నేలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనను, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులను మరియు వాటికీ సంబందిచిన సమాచారని, సాక్షాలతో మాకు తెలియపరచగలరు..

..ఎడిటర్ డెస్క్ 94916 23567

మల్కాజిగిరి | సంపుటి : 01 | సంచిక : 18 | ఎడిటర్ : కందాడి మహేందర్ రెడ్డి | శుక్రవారం, జూన్,19, 2026 | పేజీలు : 8 | వెల : రూ.4/-

# ఈ-కేబినెట్ విధానానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

## రైతులకు సర్కార్ శుభవార్త..! 30న 'రైతు భరోసా' నిధులు విడుదల

- ప్రస్తుతం ఉత్తరాఖండ్ లో అమలులో ఉన్న ఈ-కేబినెట్ విధానం
- ఈ విధానం కోసం రూ. 2 కోట్ల వ్యయంతో ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేస్తున్న వైనం
- క్యాబినెట్ నోట్స్, ప్రతిపాదనలు, నిర్ణయాలు పూర్తిగా డిజిటల్
- ట్యాబ్‌లు, కంప్యూటర్ల ద్వారా ఎజెండాలు, ఫైల్స్ పరిశీలించే వెసులుబాటు

**హైదరాబాద్,జూన్18,6**

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. క్యాబినెట్ సమావేశాలను డిజిటల్ విధానంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రతిపాదనకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ విధానం అమలు కోసం రూ. 2 కోట్ల వ్యయంతో ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేస్తున్నారు. ప్రస్తుతం ఉత్తరాఖండ్ రాష్ట్రంలో అమలులో ఉన్న క్యాబినెట్ డిజిటల్ విధానాన్ని తెలంగాణ అవసరాలకు అనుగుణంగా మార్పులు చేసి అమలు చేయనున్నారు.

**ప్రధాన అంశాలు:6**

నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ సర్వీసెస్ ఇన్‌కార్పొరేటెడ్ (ఛీ×జూ×)తో చర్చలు జరిపి సాఫ్ట్‌వేర్‌ను అనుకూలీకరిస్తున్నారు. తెలంగాణ స్టేట్ టెక్నాలజీ సర్వీసెస్ (టీడీటీఎస్)ను నోడల్ ఏజెన్సీగా నియమించారు.



ప్రాజెక్టు మొదటి విడతగా రూ. 20 లక్షల నిధులు విడుదల చేశారు.

ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు ట్యాబ్‌లు, కంప్యూటర్ల ద్వారా ఎజెండాలు, ఫైల్స్ పరిశీలించవచ్చు. క్యాబినెట్ నోట్స్, ప్రతిపాదనలు, నిర్ణయాలు పూర్తిగా డిజిటల్ రూపంలో ఉంటాయి.

ఈ విధానం ద్వారా పరిపాలనలో వేగం, పారదర్శకత, సౌలభ్యాన్ని పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. డేటా లీకేజీ, హ్యాకింగ్ నివారణకు ప్రత్యేక లాగిన్ ఐడీలు, పాస్‌వర్డ్‌లు, బలమైన సెక్యూరిటీ వ్యవస్థలను అమలు చేయనున్నారు.




## గ్లోబల్ సౌత్ గొంతుకగా
# భారత్‌కు గుర్తింపు

- ప్రపంచంలోనే అతిపెద్ద వినియోగదారుల మార్కెట్లలో ఒకటి
- చైనాకు చెక్ పెట్టగలిగే వ్యూహాత్మక భాగస్వామిగా భారత్‌కు గుర్తింపు
- వాతావరణ లక్ష్యాల్లో కీలక పాత్ర
- స్వతంత్ర విదేశాంగ విధానంతో ప్రత్యేకత

**ఇంటర్నెట్ న్యూస్,జూన్18**

ఒకప్పుడు ప్రపంచ ఆర్థిక, రాజకీయ నిర్ణయాలపై పశ్చిమ దేశాలదే పైచేయి ఉండేది. ఇప్పుడు పరిస్థితి మారుతోంది. జీ7లో సభ్యదేశం కాకపోయినా.. భారత్‌కు ప్రతి ఏడాది ప్రత్యేక ఆహ్వానం అందడం వెనుక ఇదే కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రపంచ వేదికపై భారత్ ప్రభావం పెరగడంతో జీ7 దేశాలు కూడా మనదేశ అభిప్రాయాన్ని విస్మరించలేని పరిస్థితి ఏర్పడింది. అమెరికా, బ్రిటన్, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్ కలిసి జీ7 కూటమిగా ఉన్నాయి. ఈ దేశాలే ప్రపంచంలోని సంపన్న ఆర్థిక వ్యవస్థలుగా గుర్తింపు పొందాయి. అయితే వాతావరణ మార్పులు, ఆర్థిక సంక్షోభాలు, భద్రతా సవాళ్లు, సరఫరా వ్యవస్థల వంటి అంశాలపై నిర్ణయాలు తీసుకునే సమయంలో భారత్‌ను కూడా చర్చల్లో భాగస్వామి చేస్తున్నాయి. ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలోని అభివృద్ధి చెందుతున్న దేశాల సమస్యలు అంతర్జాతీయ వేదికలపై తగిన స్థాయిలో ప్రతిబింబించడం లేదనే భావన చాలాకాలంగా ఉంది.

# యోగాంధ్ర-2026

- రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది రిజిస్ట్రేషన్.. సీఎం సమీక్షలో కీలక ఆదేశాలు
- యోగాంధ్ర-2026 ఏర్పాట్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- 'ఇంటింటా యోగా' నినాదంతో కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు ఆదేశం



**అమరావతి,జూన్18,**

అంతర్జాతీయ యోగా దినోత్సవం (జూన్ 21) సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'యోగాంధ్ర-2026' కార్యక్రమ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. 'ఇంటింటా యోగా' నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, యోగాను ప్రతి ఒక్కరి దినచర్యలో భాగంగా మార్చాలని అధికారులను ఆదేశించారు. సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో యోగా కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వ 'సంజీవని' ఆరోగ్య పథకంతో అనుసంధానం చేయాలని ఆయన సూచించారు. యోగాను రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు చేరువ చేసేందుకు ఏడాది కాలానికి సంబంధించి సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## తీర ప్రాంతాల్లో హరిత
# వలయాలు

- 'కోస్తా గ్రీన్ బెల్ట్'పై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక సమీక్ష
- అటవీ, పర్యాటక ఉన్నతాధికారులతో పవన్ సమీక్షా సమావేశం
- గ్రీన్ జోన్స్ ఏర్పాటు చేయడం ద్వారా సముద్రపు కోతను అడ్డుకోవచ్చన్న పవన్



**అమరావతి,జూన్18,**

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం సరికొత్త వ్యూహాలతో స్పీడ్ పెంచింది. రాజధాని అమరావతి నిర్మాణంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సహజ వనరులను వాడు కుంటూ అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ నిరంతరం కసరత్తులు చేస్తున్నారు.

## అనాథ పిల్లలకూ
# 'తల్లికి వందనం'

- మంత్రి నారా లోకేశ్ కీలక ఆదేశాలు
- పీఎంశ్రీ నిధుల వినియోగంలో దేశంలోనే ఏపీకి అగ్రస్థానం



**అమరావతి,జూన్18,**

రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుడుతూ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎంశ్రీ పథకం నిధుల వినియోగంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ప్రథమ స్థానంలో నిలవడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సుదీర్ఘ సమీక్షలో ఈ ఘనత సాధించిన అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సంక్షేమం, అభ్యసన సామర్థ్యాల పెంపు, మౌలిక వసతుల కల్పనపై పలు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు.

# బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేయాలనుకున్నారు

- గులాబీ బాస్‌లపై సంచలన ఆరోపణలు చేసిన కవిత
- తాను జైల్లో ఉన్నప్పుడు కొందరు నేతలు తన వద్దకు వచ్చారన్న కవిత
- బీఆర్ఎస్ ను బీజేపీలో విలీనం చేయాలనే ప్రతిపాదనతో వచ్చారని వెల్లడి
- ఆ ప్రతిపాదనను తాను తీవ్రంగా వ్యతిరేకించానన్న కవిత



**హైదరాబాద్,జూన్18**


తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ప్రకంపనలు మొదలయ్యాయి. ఇటీవల బీఆర్ఎస్ తో తెగదెంపులు చేసుకుని, సొంతంగా తెలంగాణ రక్షణ సేన పేరుతో పార్టీని ఏర్పాటు చేసిన కల్వకుంట్ల కవిత.. గులాబీ బాస్‌లపై సంచలన ఆరోపణలు చేశారు. ఒక ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుతం బీఆర్ఎస్ అనే పార్టీ మనుగడలో ఉందంటే దానికి కారణం తానేనని స్పష్టం చేశారు. తాను ఢిల్లీ లిక్కర్ కేసులో జైల్లో ఉన్న సమయంలో.. బీఆర్ఎస్ పార్టీని తీసుకెళ్లి బీజేపీలో విలీనం చేయాలనే ప్రతిపాదనతో కొంతమంది నేతలు తన వద్దకు వచ్చారని కవిత వెల్లడించారు. ఆ ప్రతిపాదన వినగానే తాను తీవ్రంగా వ్యతిరేకించానని, విలీనానికి అస్సలు ఒప్పుకోకుండా స్ట్రాంగ్‌గా నిలబడ్డానని కవిత చెప్పారు.

# నీట్ రీ-ఎగ్జామ్ విద్యార్థులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్

## జూన్ 21న టీజీఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం

**హైదరాబాద్,జూన్18**

నీట్ (యూజీ) రీ-ఎగ్జామినేషన్‌కు హాజరయ్యే విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. పరీక్ష రోజైన జూన్ 21న టీజీఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు ప్రకటించింది. పరీక్షకు వెళ్లే అభ్యర్థులు తమ హాల్ టికెట్ చూపించి ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని స్పష్టం చేసింది.




# రైతు బీమా ఎగ్గొట్టే కుట్ర..

## 7,600 మృతుల కుటుంబాలకు బీమా డబ్బులు రాలేదు: జీవన్ రెడ్డి

**హైదరాబాద్,జూన్1**

తెలంగాణలో రైతు సమస్యలను అధికార కాంగ్రెస్ పార్టీ పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో రైతు బీమా పథకాన్ని ఎగ్గొట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను కనుమరుగు చేయాలని చూస్తే... ప్రజలు ఈ కాంగ్రెస్ నాయకులనే కనుమరుగు చేస్తారని అన్నారు. రాష్ట్రంలో వివిధ కారణాలతో దాదాపు 7,600 మంది రైతులు మరణిస్తే... వారికి అందాల్సిన



రైతు బీమా డబ్బులు ఇప్పటివరకు రాలేదని జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

# నక్ష సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ అంకిత్

**- నిర్ణీత గడువులో సర్వే, నమోదు ప్రక్రియలు పూర్తి చేయాలని ఆదేశం**

**- వర్షాకాల సన్నద్ధతలో భాగంగా వరద ప్రభావిత, ముంపు ప్రాంతాల పరిశీలన**



**నమస్తే భారత్: భద్రాది కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**భూముల రీ-సర్వే, పట్టణ భూముల హద్దుల గుర్తింపు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నక్ష కార్యక్రమంలో భాగంగా మణుగూరు మున్సిపాలిటీలో కొనసాగుతున్న ఆర్.ఓ.ఆర్. (రికార్డ్ ఆఫ్ రైట్స్) నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం వర్షాకాల సన్నద్ధతలో భాగంగా గోదావరి వరదల ప్రభావానికి గురయ్యే ప్రాంతాలు, ముంపు ప్రాంతాలను సందర్శించి పరిస్థితులను సమీక్షించారు. మణుగూరు మండలం కొమ్ముగూడెం గ్రామంలో మున్సిపల్ సిబ్బంది నిర్వహిస్తున్న ఆర్.ఓ.ఆర్. నమోదు ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్, ప్రతి ఎంట్రీ నమోదు చేయడానికి పడుతున్న సమయం, నమోదు చేస్తున్న వివరాల స్వరూపం, ప్రజల నుంచి సేకరిస్తున్న సమాచారంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూములకు సంబంధించిన వివరాలను అత్యంత ఖచ్చితత్వంతో నమోదు చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. నక్ష పైలట్ ప్రాజెక్టు ద్వారా భూ రికార్డుల సమగ్రత, పారదర్శకత పెరగడంతో పాటు ప్రజలకు భూములకు సంబంధించిన సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. సర్వే, నమోదు ప్రక్రియలను నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి మణుగూరు మండలం అన్నారం, కమలాపురం గ్రామాల్లో గోదావరి వరదల ప్రభావానికి గురయ్యే కోడిపుంజుల వాగు బ్రిడ్జి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. గోదావరి నీటిమట్టం పెరిగిన సమయంలో కోడిపుంజుల వాగు ద్వారా ఎదురు నీరు ప్రవహించడం వల్ల ఏర్పడే ముంపు పరిస్థితులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వరదల సమయంలో చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, ప్రజల తరలింపు ఏర్పాట్లు, పునరావాస కేంద్రాల ఏర్పాటు, తాగునీరు, విద్యుత్, వైద్య సేవలు, ఇతర అత్యవసర సదుపాయాల కల్పనపై అధికారులని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మణుగూరు సింగరేణి పి కే ఓ సి ఓపెన్ కాస్ట్ గనుల ప్రాంతం నుంచి విడుదలయ్యే నీటి ప్రభావంతో ముంపునకు గురయ్యే లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. గాంధీనగర్‌లోని ఓపెన్ కాస్ట్ గనుల నుండి నీరు విడుదల చేసే ప్రదేశం నుంచి సుందరయ్య



నగర్, కాళీమాత ఆలయ పరిసర ప్రాంతాలు, వినాయక నగర్ తదితర ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ పనితీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. డ్రైనేజీల్లో పూడిక, చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని, వర్షపు నీరు వేగంగా వెళ్లే విధంగా కాలువలను సిద్ధం చేయాలని ఆదేశించారు. వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరదల ప్రభావం అధికంగా ఉండే ప్రాంతాలను ముందుగానే గుర్తించి అవసరమైన చర్యలు సిద్ధంగా ఉంచాలని, ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వాతావరణ హెచ్చరికలు, నీటిమట్టాల వివరాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటన లో కలెక్టర్ వెంట మణుగూరు మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు, తహసీల్దార్ నరేష్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మున్సిపల్ శాఖ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రతకే చెట్ల కొమ్మల

**- తొలగింపు .. నేడు విద్యుత్ అంతరాయం**



**పేట్ బషీరాబాద్, జూన్ 18: నమస్తే భరత్;** ప్రజల భద్రత, ప్రమాదాల నివారణతో పాటు విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత సురక్షితంగా ఉంచేందుకు శుక్రవారం (జూన్ 19) చెట్ల కొమ్మల తొలగింపు, లైన్ క్లియరెన్స్ పనులు చేపట్టనున్నట్లు టీజీఎస్పీడీసీఎల్ అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 11 కేవీ గాయత్రీనగర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. దీంతో గాయత్రీనగర్, గోదావరి హోమ్స్ పరిసర ప్రాంతాలు ప్రభావితమవుతాయి అని తెలిపారు. అలాగే మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 11 కేవీ సుచిత్ర ఫీడర్ పరిధి లో కూడా సుచిత్ర మెయిన్ రోడ్, గ్రీన్ పార్క్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగునుందని తెలియజేశారు. ప్రజల ప్రాణ, ఆస్తి భద్రత దృష్ట్యా చేపడుతున్న ఈ నిర్వహణ పనులకు వినియోగదారులు సహకరించాలని టీజీఎస్పీడీసీఎల్ పేట్ బషీరాబాద్ ఆపరేషన్ విభాగం అసిస్టెంట్ ఇంజనీర్ కోరారు. వివరాల కోసం 8712472569 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

# అప్రభుత్వ భూమికి గిఫ్ట్ డీడ్..!


**- సాయి నగర్‌లో 11 గుంటల ప్రభుత్వ స్థలంపై ఆక్రమణ ఆరోపణలు**

**- అక్రమ రిజిస్ట్రేషన్లు, గిఫ్ట్ డీడ్ల రద్దుకు ఎమ్మార్వోకు ఫిర్యాదు**

**- ప్రభుత్వ భూమేనని రెవెన్యూ సర్వేలో తేలిందని ఆకుల సతీష్ వెల్లడి**

**- స్థలాన్ని స్వాధీనం చేసుకుని కమ్యూనిటీ హాల్‌కు కేటాయించాలని డిమాండ్**

**బాచుపల్లి, జూన్ 18 ( నమస్తే భరత్ ):** సాయి నగర్‌లోని సర్వే నెంబర్ 186లో ఉన్న సుమారు 11 గుంటల ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించి, కల్పిత పత్రాల ఆధారంగా రిజిస్ట్రేషన్లు, గిఫ్ట్ డీడ్లు నిర్వహించారని ఆరోపిస్తూ సంబంధిత వారిపై చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బాచుపల్లి ఎమ్మార్వో వాణిరెడ్డికి పూర్తి ఆధారాలతో ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ.. ప్రగతి నగర్, వాసవి లేఅవుట్ సమీపంలోని సాయి నగర్‌లో గల సర్వే నెం.186లో సుమారు 11 గుంటల (1,320 చదరపు గజాలు) భూమి ప్రభుత్వ భూమిగా రెవెన్యూ రికార్డుల్లో నమోదై ఉందని తెలిపారు. అయితే కొందరు వ్యక్తులు ఆ భూమిని ప్రైవేట్ సర్వే నెంబర్‌గా చూపిస్తూ నకిలీ, కల్పిత పత్రాల ఆధారంగా



Quthbullapur Assembly
#9912345194
18/6/2026

To
The Tahsildar (MRO)
Bachupally Mandal,
Medchel District.

Subject: Encroachment of Government Land in Survey No.186, Sai Nagar (Bachupally Village) – Request for immediate action and protection of Government land (11 guntas)

Respected Sir,

We respectfully submit the following for your kind consideration:



అక్రమ రిజిస్ట్రేషన్లు నిర్వహించినట్లు ఆరోపించారు. డాక్యుమెంట్ నెం.10919/2005 ద్వారా ఆర్. శ్రీరాములు పేరిట, అనంతరం డాక్యుమెంట్ నెం.12141/2011, 2058/2011ల ద్వారా గిఫ్ట్ డీడ్లు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ లావాదేవీలకు సంబంధించి చట్టబద్ధమైన యాజమాన్య హక్కులు లేదా పూర్తి పత్రాల ఆధారాలు లేవని ఆరోపించారు. ఈ భూమికి సంబంధించి జీ5 భవన నిర్మాణం కోసం 2019లో హెచ్ఎండీఏకు దరఖాస్తు చేయగా, హెచ్ఎండీఏ ప్రొసీడింగ్స్ నెం.029095/వీజుణ/=1/ఖ6/ఎవీణూ/14102019, తేదీ 28-07-2020 ద్వారా ప్రాథమిక అనుమతి మంజూరైందన్నారు. అయితే ఈ అనుమతులపై 2022 నుంచే స్థానికులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ పోరాటం చేస్తున్నప్పటికీ ఇప్పటి వరకు సంబంధిత శాఖలు తగిన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. కాగా ఇటీవల ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన



నేపథ్యంలో అధికారులు విచారణ చేపట్టారని తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించిన సర్వేలో సర్వే నెం.186లోని 11 గుంటలు ప్రభుత్వ భూమేనని రెవెన్యూ అధికారులు నిర్ధారించినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని వెంటనే స్వాధీనం చేసుకోవాలని, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, డాక్యుమెంట్ నెంబర్లు 10919/2005, 12141/2011, 2058/2011లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే హెచ్ఎండీఏ ప్రాథమిక అనుమతులను రద్దు చేసి, మోసపూరితంగా పొందిన అన్ని అనుమతులను ఉపసంహరించుకోవాలని కోరారు. ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్న అనంతరం ఆ స్థలాన్ని స్థానిక ప్రజల అవసరాల దృష్ట్యా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కేటాయించాలని ఆకుల సతీష్ విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడాల్సిన భూములు ఆక్రమణలకు గురికాకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, అరుణ్‌రావు, ఈశ్వర్‌రెడ్డి, ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు

**టెట్ మినహాయింపు ఇవ్వాలి**

**పార్లమెంటులో శాసన సవరణ చేయాలి**

**తపస్ జిల్లా శాఖ పక్షాన కలెక్టర్ ఏవో కు వినతి**



**నమస్తే భరత్,, జూన్ 18,/6/2026,,నారాయణపేట...** ఉపాధ్యాయ అర్హత పరీక్ష నుండి 2010 కి ముందు నియామకం పొందిన ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నారాయణపేట జిల్లా శాఖ పక్షాన కలెక్టరేట్లో పరిపాలన అధికారి అనిల్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. ఇట్టి వినతి పత్రాలను ప్రధానమంత్రి, కేంద్ర విద్యా శాఖ మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రిలకు పంపవలసిందిగా కోరారు. రాబోయే శీతాకాల సమావేశంలో ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొచ్చి టెట్ మినహాయింపు తప్పకుండా ఇవ్వాల్సిందేనని కోరారు. పరీక్ష విధానం మారకుండా ఎన్నిసార్లు టెట్ రాసిన ఉపాధ్యాయులకు సరైన న్యాయం జరగదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరసింహ రవీందర్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి షేక్ కృష్ణారెడ్డి రాష్ట్ర నాయకులు గుంపు బాల్రాజ్ మండల నాయకులు నర్సింలు శ్రీనివాస్ జగదీష్ పాల్గొన్నారు.

# సమగ్ర ఓటరు జాబితా తయారీలో బీఎల్ఓలు కీలక భూమిక పోషించాలి

**- ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై గాజులరామారంలో శిక్షణ**

**-జూన్ 25 నుంచి ప్రారంభం కానున్న కార్యక్రమంపై అవగాహన**

**- అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయాలని సూచన**

**- పారదర్శకత, ఖచ్చితత్వంతో విధులు నిర్వర్తించాలని అధికారుల పిలుపు**

**గాజులరామారం, జూన్ 18 ( నమస్తే భరత్ ):** రాబోయే ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ జోన్, గాజులరామారం సర్కిల్ అధికారులు సన్నాహాలు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా మహాదేవపురంలోని శుభమస్తు బ్యాంకెట్ హాల్‌లో బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), బీఎల్ఓ సూపర్‌వైజర్లకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు జూన్ 25, 2026 నుంచి ప్రారంభం కానున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం లక్ష్యాలు, విధివిధానాలు, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై సమగ్ర అవగాహన కల్పించారు. కొత్త ఓటర్ల నమోదు, ఓటరు వివరాల సవరణ, చిరునామా మార్పులు, మరణించిన లేదా అర్హత కోల్పోయిన వారి పేర్ల తొలగింపు వంటి అంశాలపై బీఎల్ఓలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (ఏఈఆర్ఓ) యు. వెంకట్రాములు మాట్లాడుతూ, సమగ్ర ఓటరు జాబితా తయారీలో బీఎల్ఓలు కీలక భూమిక పోషించాలని అన్నారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించి, అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేసేలా కృషి చేయాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో



ఓటరు జాబితా అత్యంత ప్రాధాన్యత కలిగిన పత్రం అని పేర్కొన్న ఆయన, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఇంటింటి సర్వే నిర్వహించి ఖచ్చితమైన వివరాలను నమోదు చేయాలని కోరారు. ఎలాంటి పొరపాట్లు, నిర్లక్ష్యానికి తావులేకుండా విధులు నిర్వహించి, ఓటరు జాబితా పారదర్శకంగా, విశ్వసనీయంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఏఈఆర్ఓ ఆర్. సుమిత్రతో పాటు బీఎల్ఓ సూపర్‌వైజర్లు, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు. సవరణ ప్రక్రియకు సంబంధించిన సాంకేతిక, పరిపాలనా అంశాలపై అవగాహన పొందడంతో పాటు తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించి, స్వచ్ఛమైన, సమగ్రమైన ఓటరు జాబితా రూపొందించడమే లక్ష్యమని అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.



# సూరారం చౌరస్తాలో పైప్‌లైన్ పనుల జాప్యం.. ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు

**మూడు నెలలుగా నత్తనడకన సాగుతున్న డ్రైనేజ్ పైప్‌లైన్ పనులు**

**"ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. పనులు వెంటనే పూర్తి చేయాలి" --- కోల రవీందర్ ముదిరాజ్**

**ఉద్యోగులు, విద్యార్థులకు పెరుగుతున్న ట్రాఫిక్ తిప్పలు**

**కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుని పనులు వేగవంతం చేయాలని ప్రజల డిమాండ్**




**సూరారం, జూన్ 18 (విజన్ ఆంధ్ర):**బాలానగర్--నరసాపూర్ ప్రధాన రహదారిపై సూరారం చౌరస్తా వద్ద చేపట్టిన డ్రైనేజ్ పైప్‌లైన్ నిర్మాణ పనులు గత మూడు నెలలుగా కొనసాగుతున్నప్పటికీ, పనుల పురోగతి ఆశించిన స్థాయిలో లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ట్రాఫిక్ సమస్య రోజురోజుకు పెరుగుతుండటంతో ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు నిత్యం అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యపై సామాజిక, పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. జోనల్ కమిషనర్, ట్రాఫిక్ ఏసీపీ, పోలీసు ఉన్నతాధికారులు పలుమార్లు పనులను పరిశీలించి వెళ్లినా పనుల వేగం మాత్రం పెరగలేదని ఆయన పేర్కొన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పనులను వేగవంతం చేయాలని కోరారు. ప్రతిరోజూ వేలాది మంది ఉద్యోగులు, విద్యార్థులు ఈ మార్గంలో ప్రయాణిస్తున్నారని, సాధారణంగా ఐదు నిమిషాల్లో చేరాల్సిన ప్రాంతాలకు ప్రస్తుతం 20 నిమిషాలకు పైగా సమయం పడుతోందని వాహనదారులు చెబుతున్నారు. ట్రాఫిక్ రద్దీ కారణంగా సమయం, ఇంధనం వృథా కావడంతో పాటు ప్రజల దైనందిన కార్యకలాపాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది ఇదే ప్రాంతంలో వరద కాలువ నిర్మాణ పనుల వల్ల కూడా ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పుడు మళ్లీ పైప్‌లైన్ పనుల జాప్యంతో అదే పరిస్థితి నెలకొనడం స్థానికులను నిరాశకు గురిచేస్తోంది. ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు నిరంతరం శ్రమిస్తున్నప్పటికీ, మూల సమస్య పరిష్కారం కాకపోవడంతో వారికి కూడా ఇది తలనొప్పిగా మారిందని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల సమయం వృథా కాకుండా తక్షణ చర్యలు తీసుకుని ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.



## డిపో మేనేజర్ సరస్వతిని ఘనంగా సన్మానించి నా రాష్ట్ర అద్దె బస్సుల సంఘం

**నర్సంపేట జూన్ 18( నమస్తే భారత్ ) :**నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నర్సంపేట డిపో మేనేజర్ సరస్వతి ని తెలంగాణ రాష్ట్ర అద్దె బస్సు యాజమానుల సంఘం ప్రతినిధులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి, పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అద్దె బస్సు యాజమానుల సంఘం గౌరవ అధ్యక్షులు లక్కం ప్రభాకర్ ఆధ్వర్యంలో నర్సంపేట డిపో పరిధిలోని అద్దె బస్సు యాజమానులు కలిసి డిపో మేనేజర్‌ను సన్మానించారు. అనంతరం అద్దె బస్సు యాజమానులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ సరస్వతి సానుకూలంగా స్పందిస్తూ, యాజమానుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ



కార్యక్రమంలో వరంగల్ జిల్లా అద్దె బస్సు యాజమానుల సంఘం అధ్యక్షులు నాగిశెట్టి ప్రసాద్, వినయ్ రెడ్డి, దినేష్, ఫర్వేజ్, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## భారత్ లో పెరుగుతున్న ఆటమ్నల్ రొమాన్స్..!

ఒకప్పుడు అరవై ఏళ్లు వచ్చాయంటే... ఆధ్యాత్మిక చింతన, మనవలు, మనవరాళ్లతో కాలక్షేపం, విశ్రాంతి జీవితం మాత్రమే గుర్తుకు వచ్చేది. కానీ ఆధునిక భారత వృద్ధతరం మాత్రం నాకొక గాల్ ఫ్రెండ్ కావాలిరా అంటూ పాడుకుంటున్నారు. యూత్‌తో పోటీ పడి మరీ డేటింగ్ యాప్‌ల్లో ఖాతాలు తెరుస్తున్నారు. ప్రేమ, తోడు కోసం సెకండ్ ఇన్నింగ్స్ కోసం అడుగులువేస్తున్నారు. విదేశాల్లో సాధారణమైన ఆటమ్నల్ రొమాన్స్ అంటే మలి వయసు ప్రేమ ఇప్పుడు భారత్‌లో కూడా చాలా వేగంగా విస్తరిస్తోంది. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా వంటి మెట్రో నగరాల్లో వృద్ధుల కోసం ప్రత్యేకంగా సింగిల్ మిక్సర్స్ నిర్వహిస్తున్నారు. ఇక్కడ వారు రిటైర్‌మెంట్ ప్లాన్లు, ఆరోగ్య విశేషాలు చర్చించుకుంటూనే తమకు నచ్చిన తోడును ఎంచుకుంటున్నారు. భారత్‌లో సగటు ఆయుర్ధాయం 50 నుంచి 71 ఏళ్లకు పెరిగింది. అంటే రిటైర్‌మెంట్ తర్వాత కూడా సుమారు రెండు దశాబ్దాల జీవితం మిగిలే ఉంటోంది. పిల్లలు విదేశాల్లో లేదా ఇతర నగరాల్లో స్థిరపడటం వల్ల సుమారు 15 శాతం మంది వృద్ధులు నగరాల్లో ఒంటరిగా ఉంటున్నారు. ముఖ్యంగా కోవిడ్ తర్వాత ఒంటరిగా ఉండటం మానసిక ఆందోళనలు, డిప్రెషన్ వంటి సమస్యలు పెరుగుతున్నాయి. వీటిపై అవగాహన పెరిగింది. కేవలం శారీరక ఆకర్షణ కంటే, మనసు విప్పి మాట్లాడే ఒక తోడు ఉండాలనే కోరిక వారిని ఈ దిశగా నడిపిస్తోంది. “మేం కూడా సంతోషంగా ఉండటానికి అర్హులమే” అనే భావన ఇప్పుడు బలపడుతోంది. ప్రముఖ నటుడు ఆశిష్ విద్యార్థి 57 ఏళ్ల వయసులో రూపాలి బరువానువివాహం చేసుకున్నారు. జీవితంలో ఏ దశలోనైనా తోడు అవసరమని,సంతోషంగా ఉండే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని ఆయన చెప్పుకొచ్చారు. వారిద్దరూ కలిసి ఫిఫ్టీ ప్లస్ జిందగీ అనే యూట్యూబ్ ఛానెల్ ద్వారా తమ ప్రయాణాన్ని పంచుకుంటున్నారు. బాలీవుడ్ నటి సుహాసిని ములే 60 ఏళ్ల వయసులో వివాహం చేసుకున్నారు. ఫేస్‌బుక్ ద్వారా పరిచయం అయిన ఒక శాస్త్రవేత్తను పెళ్లి చేసుకున్నారు. సమాజం ఒత్తిడి వల్ల కాకుండా, తనకు తోడు కావాలని అనిపించినప్పుడు మాత్రమే ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారు. సెలబ్రిటీలే కాకుండా సామాన్యులు కూడా ఈ బాటలో ఉన్నారు. కేరళకు చెందిన గోకుల్ శ్రీధర్ అనే వ్యక్తి తన తల్లి పడుతున్న కష్టాలు చూసి పునర్వివాహం చేశాడు. ఇది 2013లో సంచలనంగా మారింది. కునాల్ అశోక అనే ఇద్దరు బాల్య స్నేహితులు సుమారు 35 ఏళ్ల తర్వాత కలుసుకున్నారు. అప్పటికే వారి భాగస్వాములను కోల్పోయారు. చివరకు 2023లో వాళ్ల 60వ ఏట వివాహ బంధంలోకి అడుగు పెట్టారు. టెక్నాలజీ కేవలం యువతకే కాదు, వృద్ధులకు కూడా వరంగా మారింది. నేడు భారతీయ వృద్ధులు ఉపయోగిస్తున్న టాప్ యాప్‌లు ఒకసారి పరిశీలిస్తే ఆసక్తికరంగా ఉంటుంది. 50 ప్లస్ క్లబ్‌ను కేవలం వీళ్ల కోసమే రూపొందించారు. ట్రూలీ మాడ్లీ ఏ యాప్ కూడా 50 ప్లస్ వాళ్లకు క్రియేట్ చేశారు. ఇందులో సబ్‌స్క్రిప్షన్‌లు కోవిడ్ తర్వాత భారీగా పెరిగింది. క్వాక్‌క్వాక్ అండ్ బాంబుల్ అనే యాప్ ప్రాంతీయ భాషల్లో సపోర్ట్ చేస్తుంది. అందుకే ఇందులో ఉండే వారి సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. అయితే డేటింగ్ యాప్‌లలో పురుషులు ఎక్కువగా యూజ్ చేస్తున్నారు. మహిళలు నేరుగా మిక్సర్స్, సిర్ఫ్ కాఫీ వంటి వెరిఫైడ్ సర్వీస్‌లను ఇష్టపడుతున్నారువాడేంటో అప్పుడే బట్టతల వచ్చేసింది. ఇంత తొందరగా ముసలాడు అయిపోయాడు” అని కామెంట్స్ చేస్తుంటారు. కొందరైతే మరీ దారుణంగా బాడీషేమింగ్ చేస్తారు. రియాల్టీ ఏంటంటే ప్రతి ఒక్కరూ లైఫ్‌లో ముసలోళ్లు అవుతారు. కానీ...అందరికీ ఈ వృద్ధాప్యం రెండు సార్లు వస్తుందట. ఇటీవల జరిగిన ఓ రీసెర్చ్‌లోఇదే విషయం వెల్లడైంది. సాధారణంగా రిటైర్ అయ్యే ఏజ్ వస్తే అప్పుడు ముసలితనం వచ్చేసినట్టు భావిస్తుంటాం. కానీ...అంత కన్నా ముందు నుంచే మన శరీరంలోని కణాల్లో శక్తి తగ్గిపోతుంది. 25-75 ఏళ్ల మధ్యలో ఉన్న వాళ్ల శరీరాల్లోని కణాల పని తీరుని ట్రాక్ చేశారు. ఆ క్రమంలోనే చాలా మందిలో 44ఏళ్ల నుంచే కణాల్లో వృద్ధాప్య ఛాయలు కనిపించడంమొదలైంది. 60ఏళ్లకు పూర్తి స్థాయిలో వృద్ధాప్యం వచ్చేసిందని గుర్తించారు. అంటే దాదాపు రెండు సార్లు ముసలితనం వచ్చేసినట్టే లెక్క. ఇలా శరీరంలోని కణాల్లో శక్తి మెల్లగా తగ్గిపోవడాన్నిలైనర్ ఏజింగ్ గా చెబుతున్నారు పరిశోధకులు. సాధారణంగా 40 ఏళ్లు వచ్చాక మహిళల్లో మెనోపాజ్ ఆగిపోతుంది.అప్పటి నుంచే వాళ్లకు వృద్ధాప్యం వచ్చినట్టు పరిగణిస్తారు. అయితే...పురుషుల్లోనూ 40 ఏళ్లు దాటాక ఇదే పరిస్థితి వస్తున్నట్టు ఈ పరిశోధన వెల్లడించింది. 44 ఏళ్లకు ఎప్పుడైతే వృద్ధాప్యం మొదలవుతుందో అప్పటి నుంచి గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం పొంచి ఉంటుందని ఈ రీసెర్చ్ స్పష్టం చేసింది. మద్యం సేవించే వాళ్లకు ఈ ముప్పు మరింత ఎక్కువ.ఇదేవయసులో మిగతా వ్యాధులు వచ్చేందుకూ ఆస్కారముంటుంది. 40-59 మధ్య వయసున్న వాళ్లలో 40% మందికి హార్ట్ అటాక్‌లు వచ్చే అవకాశముంద ని వివరించిం ది. 60 ఏళ్లు దాటాక ఈ రిస్క్ 75% వరకూ పెరుగుతుందని తేల్చి చెప్పింది. సరిగ్గా ఇదే వయసులో పార్కిన్‌సన్, అల్జీమర్స్ లాంటి వ్యాధులూ అటాక్ చేసే ప్రమాదముంది. 40 ఏళ్లు దాటగానే కొందరిలో చర్మం ముడతలుబడిపో తుంది. అదే వృద్ధాప్యానికి సంకేతం. ఈ వయసులోనే మోకాళ్ల నొప్పులు మొదలవుతాయి. గాయాలైతే అవి మానడానికీ చాలా సమయంపడుతుంది. ప్రపంచ ఆరోగ్యసంస్థ వెల్లడించిన వివ రాలప్రకారం..అంతర్జాతీయంగా 40 ఏళ్లకే వృద్ధాప్యం వస్తున్న దాఖలాలు పెరుగుతున్నాయి. పైగా ప్రపంచవ్యాప్తంగా వృద్ధుల సంఖ్యపెరుగుతోంది. 2019లో 60 ఏళ్లకు వృద్ధాప్యం వచ్చిన వాళ్ల సంఖ్య 100 కోట్లుగా ఉండగా 2030 నాటికి ఇది 140 కోట్లకి, 2050 నాటికి 200 కోట్లకు చేరుకుంటుందని అంచనా వేసింది.

# చమురుపైనే చూపంతా..!



న్యూఢిల్లీ: వెనెజువెలా అధ్యక్షుడు నికొలస్ మదురోను అరెస్ట్ చేయడానికి కారణంగా డ్రగ్స్ బూచిని చూపిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అసలు లక్ష్యం ఆ దేశంలోని భారీ చమురు నిక్షేపాలను కొల్లగొట్టడమేనని విశ్లేషకులు అంటున్నారు! అమెరికా మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ సైతం ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. మదురో నియంత, కిరాతకుడు అనే మాట నిజమే కానీ, ప్రెసిడెంట్ ట్రంప్ చేసిన పని చట్టవిరుద్ధం, నిర్లక్ష్యపూరితం అని విమర్శించారు. యూఎస్ సెనేటర్ బెర్నీ శాండర్స్ ఇచ్చిన పోస్ట్‌లో, వేరొక దేశంపై దాడి చేసే అధికారం ట్రంప్‌నకు లేదని పేర్కొన్నారు. ఇప్పుడు తన నియంత్రణలో ప్రపంచంలోనే భారీ చమురు నిక్షేపాలు ఉన్నాయని, వీటి విలువ రూ. 1,557 లక్షల కోట్లు అని ట్రంప్ మీడియాకు తెలిపారు. అమెరికాకు చెందిన పెద్ద ఆయిల్ కంపెనీలు వెనెజువెలాకు వెళ్తాయని, బిలియన్ల డాలర్లు ఖర్చుపెట్టి, సొమ్ము సంపాదించుకుంటాయని చెప్పారు.

**వెనెజువెలాలో ఎంత చమురు ఉంది?:** అమెరికా ఎనర్జీ ఇన్ఫర్మేషన్ అడ్మినిస్ట్రేషన్ ప్రకారం, వెనెజువెలాలో 300 బిలియన్ బ్యారెళ్ల కన్నా ఎక్కువ చమురు నిక్షేపాలు ఉన్నాయి. ప్రపంచంలోని మొత్తం చమురు నిల్వల్లో ఇది 20 శాతం. దీని విలువ రూ. 1,557 లక్షల కోట్లు అని అంచనా. ఈ చమురు హెవీగా ఉంటుంది, విద్యుదుత్పత్తి కేంద్రాలు, సిమెంట్ పరిశ్రమలు, నౌకలు, రోడ్డు నిర్మాణం, వాటర్‌ప్రూఫింగ్‌ల కోసం కూడా వాడతారు. అమెరికాకు 50 బిలియన్ బ్యారెళ్ల చమురు నిక్షేపాలు ఉన్నాయి. ఇది లైట్, స్వీట్ క్రూడ్. పెట్రోలు తయారీకి ఇది సరైనదే. ఇతర ఉత్పత్తుల తయారీకి అనువైనది కాదు. వెనెజువెలాలో రోజుకు 1 మిలియన్ బ్యారెళ్ల చమురు మాత్రమే ఉత్పత్తి అవుతుంది. అంటే ప్రపంచం మొత్తం మీద రోజుకు ఉత్పత్తి అయ్యే చమురులో కేవలం 0.8 శాతం మాత్రమే వెనెజువెలాలో ఉత్పత్తి అవుతుంది.

**చమురు ఉన్నా వెనెజువెలాకు ఈ దుస్థితి ఎందుకు?:** ప్రపంచంలో అత్యధిక చమురు నిక్షేపాలు ఉన్న వెనెజువెలా తలసరి ఆదాయం విషయంలో 2025లో ప్రపంచంలో 127వ స్థానంలో ఉంది. దేశ జనాభాలో 90 శాతం మంది పేదలే. 2018లో ద్రవ్యోల్బణం 1.7 మిలియన్ శాతానికి చేరుకుంది. ఫలితంగా 50,000; 1,00,000 డినామినేషన్ నోట్లను ప్రభుత్వం ముద్రించింది. కోడిగుడ్లు కొనడానికి ప్రజలు 1,00,000 విలువ గల నోట్లను 20 తీసుకోవలసి వచ్చేది. ప్రభుత్వ నిర్లక్ష్యం, అవినీతి వల్ల దేశం ఈ దుస్థితిలో ఉంది. దేశ ఆర్థిక వ్యవస్థ మొత్తం చమురుపైన మాత్రమే ఆధారపడింది. 1970వ దశకంలో ఈ దేశంలో రోజుకు 3.5 మిలియన్ బ్యారెళ్ల చమురు ఉత్పత్తి జరిగేది. అంటే, ప్రపంచంలో ఉత్పత్తి అవుతున్న చమురులో సుమారు 7 శాతం అన్నమాట. క్రమంగా చమురు ఈ దేశ అతి పెద్ద బలహీనతగా మారింది. చమురు పరిశ్రమను 1976లో జాతీయీకరణ చేశారు. పీడీవీఎస్ఏ అనే ప్రభుత్వ కంపెనీని ఏర్పాటు చేశారు. 2002-03లో సమ్మె జరిగింది. ప్రభుత్వం 18,000 మంది వర్కర్లను తొలగించింది. చమురు నుంచి బిలియన్ల డాలర్లు సంపాదించినప్పటికీ, నిధులను పొదుపు చేయలేదు. 1980వ దశకంలో ధరలు పతనమవడంతో, మొత్తం వ్యవస్థ కుప్పకూలింది, ప్రజాగ్రహం వెల్లువెత్తింది. 1992లో ప్రజలు ప్రెసిడెంట్ హ్యూగో ఛావెజ్‌పై తిరుగుబాటు చేశారు. కానీ విఫలమయ్యారు. 2004-2008 మధ్య కాలంలో చమురు ధరలు బ్యారెల్‌కు 140 డాలర్లకు పెరిగాయి. భారీ లాభాలు రావడంతో, ప్రభుత్వం ఉచిత గృహ నిర్మాణం, ఆరోగ్య సంరక్షణ, చౌక ధరలకు ఆహారం పథకాలను ప్రవేశపెట్టింది. ల్యాప్‌టాప్‌లు, నిత్యావసర వస్తువులను పంపిణీ చేసింది.ప్రభుత్వం బలవంతంగా ఆహార ధరలను తగ్గించింది. ప్రైవేట్ కంపెనీలు నష్టాల్లో కూరుకుపోయాయి. ఫలితంగా ఉత్పత్తిని నిలిపేశాయి. ప్రభుత్వం చమురు ద్వారా వచ్చిన సొమ్ముతో అన్నిటినీ దిగుమతి చేసుకోవడం ప్రారంభించింది. దేశంలోని పరిశ్రమలు మూతపడ్డాయి, నిరుద్యోగం పెరిగిపోయింది. పీడీవీఎస్ఏని ఏర్పాటు చేసిన తర్వాత చాలా విదేశీ కంపెనీలు ఉత్పత్తిని నిలిపేశాయి. ప్రభుత్వం వాటి ప్లాంట్లను స్వాధీనం చేసుకుంది. ఆ తర్వాత విదేశీ పెట్టుబడులు చెప్పుకోదగ్గ స్థాయిలో రాలేదు. నైపుణ్యం గల ఇంజినీర్లు, నిపుణులు పీడీవీఎస్ఏని వదిలిపెట్టారు, వారి స్థానాల్లో రాజకీయ ప్రేరేపిత నియామకాలు జరిగాయి. కొత్త టెక్నాలజీని ప్రవేశపెట్టలేదు, మెషినరీని మెయింటెయిన్ చేయలేదు. ఫలితంగా చమురు వెలికితీత సామర్థ్యం తగ్గుతూ వచ్చింది. 50 ఏళ్ల నుంచి పైప్‌లైన్లను అప్‌డేట్ చేయలేదని, రిఫైనరీలు దయనీయస్థితిలో ఉన్నాయని పీడీవీఎస్ఏ సర్ది చెప్తున్నది. మౌలిక సదుపాయాల పునరుద్ధరణ, ఉత్పత్తి పునఃప్రారంభం కోసం 58 బిలియన్ డాలర్ల మేరకు ఖర్చవుతుంది.

**అమెరికా ఆంక్షలు..:** గతంలో వెనెజువెలా చమురుకు అతి పెద్ద కొనుగోలుదారు అమెరికా. ఛావెజ్ విధానాలు, ప్రకటనల వల్ల ఇరు దేశాల మధ్య సంబంధాలు క్షీణించాయి. ఆ తర్వాత వెనెజువెలా చమురుకు అతి పెద్ద కొనుగోలుదారుగా చైనా మారింది. చమురుకు బదులుగా 10 బిలియన్ డాలర్ల రుణాలను చైనా ఇచ్చింది. 2018లో వెనెజువెలా ప్రభుత్వం అమెరికన్‌డాలర్లలో వ్యాపారాన్ని నిషేధించింది. ఒక డాలర్‌కు 10 బొలివర్స్ ఎక్స్ఛేంజ్ రేట్‌ను నిర్ణయించింది. కానీ మార్కెట్ రేటు ఒక డాలర్‌కు 1,000కిపైగా బొలివర్లు ఉంది. 2019 తర్వాత అమెరికా, ఇతర దేశాలు వెనెజువెలా ఆయిల్ కంపెనీపై ఆంక్షలు విధించాయి. దీంతో చమురు అమ్మకాలు, పెట్టుబడులను ఆకర్షించడం కష్టంగా మారింది. వీటన్నిటి వల్ల వెనెజువెలా దయనీయ స్థితికి చేరింది.

**వెనెజువెలా నియంత్రణతో అమెరికాకు ప్రయోజనం ఏంటి?:** వెనెజువెలాలో సుమారు 303 బిలియన్ బ్యారెళ్ల క్రూడాయిల్ ఉంది.

# టార్గెట్ కమ్మ సామాజిక వర్గం!

గుంటూరు: ఏపీలో రాజకీయాలు అంటేనే సామాజిక సమీకరణలపై ఆధారపడి ఉంటాయి. ఇక్కడ సామాజిక వర్గాలు రాజకీయాలను శాసిస్తుంటాయి. ఫలానా కులం ఫలానా పార్టీ అని చాలా సులువుగా చెప్పవచ్చు. కమ్మ సామాజిక వర్గం అయితే తెలుగుదేశం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అంటే రెడ్డి సామాజిక వర్గం.. కాపులంటే జనసేన.. ఇలా రకరకాలుగా విశ్లేషించుకోవచ్చు. అయితే ఒక రాజకీయ పార్టీకి బలమైన మద్దతుదారులుగా సామాజిక వర్గాలు ఉంటాయి. ఇవి సహజం కూడా. అయితే కొన్ని సామాజిక వర్గాలు కొన్ని పార్టీలను విపరీతంగా ద్వేషిస్తుంటాయి. 2019లో రెడ్డి సామాజిక వర్గం టిడిపిని ద్వేషించింది. 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని కమ్మ సామాజిక వర్గం ద్వేషించింది. అయితే రాజకీయ పార్టీలకు సామాజిక వర్గాల మద్దతు మాట అటుంచితే.. శత్రువులుగా మారిపోవడం ఇటీవల పరిపాటిగా మారింది. అందుకే పార్టీలు ఇప్పుడు సామాజిక వర్గాల వ్యతిరేకి అనే ముద్ర పోగొట్టుకునేందుకు ఎక్కువ ప్రయత్నాలు చేస్తుంటాయి. ఇప్పుడు అదే ప్రయత్నంలో ఉన్నారు వైయస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా బలంగా పనిచేసింది కమ్మ సామాజిక వర్గం. ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో స్థిరపడిన కమ్మ సామాజిక వర్గం వ్యక్తులు ఏకతాటిపైకి వచ్చారు. తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం విశేషంగా కృషి చేశారు. దీనికి కారణం లేకపోలేదు. గత ఐదేళ్ల వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కమ్మ సామాజిక వర్గం ఒక రకమైన దాడి జరిగింది. వారి ఆర్థిక మూలాలపై దాడులు చేసిన సందర్భాలు ఉన్నాయి. ఆ సామాజిక వర్గానికి చెందిన వారి పరిశ్రమలను వెళ్ళగొట్టారు. వీటన్నింటికీ తోడు చంద్రబాబును జైలులో పెట్టి ఇబ్బంది పెట్టారన్న కసితో కమ్మ సామాజిక వర్గం ఒకే తాటి పైకి వచ్చింది. అయితే 2019లో రెడ్డి సామాజిక వర్గం చేసిన ఫైట్.. 2024 ఎన్నికల్లో కనిపించలేదు. అది జగన్మోహన్ రెడ్డికి మైనస్ గా మారింది. వాస్తవానికి ఏ సామాజిక వర్గాన్ని దూరం చేసుకోవాలని వ్యూహం ఉండదు ఏ రాజకీయ పార్టీకి. అందుకే జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్లుగా కమ్మ సామాజిక వర్గానికి చెందిన నేతలకు ప్రాధాన్యం ఇచ్చారు. ఆ సామాజిక వర్గానికి చెందిన కొడాలి నానికి మంత్రి పదవి ఇచ్చారు. కానీ విస్తరణలో భాగంగా తీసేసారు. వల్లభనేని వంశీ మోహన్ లాంటి నేతలు వైసీపీలోకి ఫిరాయించారు. కరణం బలరాం వంటి సీనియర్ను ప్రలోభ పెట్టి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. దేవినేని అవినాష్ వంటి నేతకు ప్రోత్సహించారు. అయితే అదే సమయంలో కమ్మ సామాజిక వర్గం మూలాలపై దెబ్బ తగలడంతో వారు వీటిని పరిగణలోకి తీసుకోలేదు. ఒకరిద్దరు నాయకుల తప్ప కమ్మ సామాజిక వర్గాన్ని తొక్కేసారన్న ఆరోపణలను మూటగట్టుకున్నారు జగన్మోహన్ రెడ్డి. అయితే ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత జగన్మోహన్ రెడ్డికి దీని పర్యవసానాలు తెలిసాయి. అందుకే దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది.వల్లభనేని వంశీని పరామర్శించడం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో చాలామందికి నచ్చలేదు. కొంతమంది సీనియర్లకు కూడా ఇది మింగుడు పడలేదు. గత ఐదేళ్లలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో వ్యతిరేకత పెంచడానికి వల్లభనేని వంశీ లాంటి నేతలు కారణం.

# అమెరికా అసలు లక్ష్యం చమురు నిక్షేపాలు..!

లాటిన్ అమెరికాలోని వెనిజులా ప్రస్తుతం ఒక విచిత్ర పరిస్థితిలో ఉంది. కారకాస్‌పై దాడి చేసిన అమెరికా నిద్రలో ఉన్న అధ్యక్షుడు మదురో, ఆయన సతీమణి సిసిలీ ఫ్లోర్స్‌ను కిడ్నాప్ చేసి తీసుకుపోయింది. నార్కో టెర్రరిస్టు అని అభియోగం మోపి న్యూయార్క్ కోర్టులో ప్రవేశపెట్టింది.తాను వెనిజులా అధ్యక్షుడినని, ఎలాంటి నేరం చేయలేదని మదురో కోర్టులో చెప్పాడు. తదుపరి ఏం జరుగుతుందో తెలియదు. తామే వెనిజులాను నడిపిస్తామని ట్రంప్ ప్రకటించాడు. ఏ న్యాయశాస్త్రంలోనూ ఒక దేశాన్ని మరో దేశం నడిపించటం గురించి మనకు కనపడదు. ఉపాధ్యక్షురాలిగా ఉన్న డెల్సీ రోడ్రిగజ్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. తమకు సహకరించకపోతే మదురో కంటే ఎక్కువగా అనుభవించాల్సి వస్తుందని ట్రంప్ ఆమెను బెదిరించాడు.ఆర్థిక, రాజకీయ ”సంస్కరణలు” చేపట్టాలని, అందుకు వెనిజులా పూర్తిగా సహకరిస్తుందంటూ విదేశాంగ మంత్రి మార్కో రూబియోను ట్రంప్ ఆదేశించాడు. ఒక పెద్ద బృందం అక్కడికి వెళ్లనుందని సలహాదారు స్టీఫెన్ మిలర్ చెప్పాడు. దీనంతటిఅసలు ఉద్దేశం వెనిజులా లోని చమురు నిక్షేపాలను ఆక్రమిం చుకోవడం.అమెరికా చర్యను ఐరాస ఖండించింది. ప్రపంచ ప్రజాస్వా మ్యానికి మాతృమూర్తి వంటిది భారత్ అనిచెబుతున్న ప్రధాని నరేంద్ర మోడీఈ దుర్మార్గాన్ని ఖండించకుండా మోన ముద్ర దాల్చారు. తాను భారత్‌పట్లసంతోషంగా లేననిట్రంప్ ప్రకటించాడు. అతగాడిని ”సంతుష్టి కరించేందుకే” మోన దౌత్యమా! మొత్తానికి మోడీ అమెరికా పట్ల వ్యవహరిస్తున్న తీరు అలీన విదేశాంగ విధానానికి పూర్తి వ్యతిరేకమైనది. మదురోను ఎలా పట్టుకున్నారు, అందుకు అనుసరించిన పద్ధతేమిటి అనేఅంశాలు ఇంకా వెల్లడి కావాల్సి ఉంది. కొన్ని నెలల పాటు మదురో నివశించే భవనం లాంటిదే ఒకటి ఏర్పాటు చేసి రెక్కీ నిర్వహించారని, మదురో సిబ్బందిని ప్రలోభపెట్టి వివరాలు తెలు సుకున్నట్లు చెబుతున్నారు. అపహరణ సమయంలో జరిగిన ప్రతిఘటనలో 80 మంది మరణిం చారని, వారిలో 32 మంది క్యూబన్లు ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ప్రస్తుతం అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డెల్సీ రోడ్రిగజ్, ఆమె సోదరుడు జార్జి ఇద్దరూ వామపక్ష గెరిల్లా కుటుంబం నుంచి వచ్చిన వారే. మదురో పాలకుడైతే జార్జి విధానాల రూపకల్పనలో భాగస్వామిగా ఉన్నాడు. వారి తండ్రి జార్జి ఆంటోనియో రోడ్రిగజ్ 1970వ దశకంలో వెనిజులా నిరంకుశత్వాన్ని వ్యతిరేకిం చిన గెరిల్లా పోరాట యోధుడు. అతన్ని పట్టుకొని పోలీసులు కస్టడీలో చంపివేశారు. డెల్సీ అమెరికా విదేశాంగ మంత్రితో సంబంధాలు కలిగి ఉన్నారనే వార్తలు వచ్చాయి. ఇవి ఛావెజ్ అభిమానుల్లో అనుమానాలు రేకెత్తించటానికి ఎత్తుగడగా వ్యాపింపచేసినవి కూడా కావచ్చు. చరిత్రను చూస్తే ప్రజాస్వామ్యం, మానవ హక్కుల గురించి ప్రపంచానికి నిత్యం నీతి సూత్రాలను బోధించే అమెరికా అడుగడుగునా వాటిని ఉల్లంఘించిన ఉదంతాలు కోకొల్లలు. అది సమర్ధించని నియంతలు లే రు, మారణకాండ లేదు. తమ దారికి రాని వారిని ఏం చేస్తామో ఇది ప్రారంభం మాత్రమే అని మదురో అపహరణ తరువాత ట్రంప్ చెప్పాడంటే రానున్న రోజుల్లో ఇంకా ఎన్ని చూడాల్సి వస్తుందో, ప్రపంచా నికి ఎలాంటి ముప్పురానుందో! రెండో ప్రపంచ యుద్ధానికి ముందు జర్మన్ హిట్లర్ యూదుల మారణకాండకు పాల్పడినా, అనేక దేశాలను ఆక్రమించుకోవటం ప్రారంభించినా ”ప్రజాస్వామిక ముసుగు” వేసుకు న్న దేశాలేవీ అడ్డుకోలేదు, అమెరికా ఆయుధాలు కూడా అందించింది. సోవియట్ కమ్యూనిస్టుల మీదకు వెళ్లినపుడు సోషలిస్టు వ్యవస్థను అంతం చేస్తాడని కమ్యూనిస్టు వ్యతిరేకులందరూ ఆనందించారు. ఉక్కు మనిషి స్టాలిన్ నాయకత్వంలో ప్రతిఘటించి చుక్కలు చూపించిన తరువాత హిట్లర్ ఆత్మహత్య చేసుకొని దిక్కులేని చావు చచ్చాడు. ఇప్పుడు డోనాల్డ్ ట్రంప్ రూపంలో ఉన్న అమెరికన్ ఫాసిస్టు శక్తిని నిలువరించేది ఎవరు ? తదుపరి లక్ష్యం మెక్సికో, కొలంబియా, క్యూబా అని కూడా ట్రంప్ చెప్పాడు. అది అక్కడితోనే ఆగదు. రెండవ ప్రపంచ యుద్ధంతో భౌతిక వలసలు సాధ్యం కాదని గ్రహించిన సామ్రాజ్యవాదులు ప్రపంచీకరణ పేరుతో మార్కెట్లను స్వాధీనం చేసుకొనేందుకు చూశారు. అది కూడా సాధ్యం కాదని అనుభవం తేల్చింది. అందుకుగాను అంతకు ముందు నాటి ఆక్రమణలు మినహా మరో మార్గం లేదని, గతంలో తమ పెరటి తోటగా పరిగణించిన లాటిన్ అమెరికాతోనే ప్రారంభం అని వెనిజులా ఉదంతం స్పష్టం చేసింది. అంతకు ముందు డెన్మార్క్ స్వయంపాలిత గ్రీన్‌లాండ్ తమకు కావాలని చెప్పిన సంగతి తెలిసిందే. ఏది కావాలంటే దాన్ని స్వాధీనం చేసుకొనే ట్రంప్ తరహా సామ్రాజ్యవాదంగా చరిత్రలో నమోదైంది. ప్రస్తుతం ప్రపంచంలో అస్థిర పరిస్థితి రోజు రోజుకూ పెరుగుతున్నట్లుగా ఉంది. ఉక్రెయిన్, పాలస్తీనాలోని గాజా, వెస్ట్ బ్యాంక్, కాంగో, సూడాన్‌లో దాడులు, అంతర్యుద్ధాలు, రష్యా, ఇరాన్, వెనిజులాలపై ఆంక్షలు, ఐరాస ప్రసంగాల వేదికగా మారి చేష్టలుడిగి చూస్తున్నదిగా మారటం, సోవియట్‌తో ప్రచ్ఛన్న యుద్ధం ముగిసిన తరువాత అమెరికా అనేక దేశాల మీద దాడులకు పూనుకోవటం, సిరియా, లిబియాల్లో జోక్యం, గాజాలో ఇజ్రాయిల్ మారణకాండకు మద్దతు, ఇరాన్‌పై దాడి, ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్‌లో పరాభవం. మొత్తం మీద ప్రపంచంలో విలువైన వనరులను చేజిక్కించుకొనేందుకు అడ్డగోలు చర్యలకు పాల్పడుతున్న అమెరికా తీరు ఇటీవలి కాలంలో మరింతగా ప్రపంచానికి తేటతెల్లమైంది. వెనిజులాలో జరిగిన దుర్మార్గానికి అమెరికా, ఐరోపా, ఇతర అమెరికా అనుకూల దేశాల్లోని మీడియా ”ప్రజాస్వామ్యం, చట్టబద్ధమైన పాలన నెలకొల్పే చర్య”గా వర్ణించి జనాన్ని తప్పుదారి పట్టిస్తున్నాయి. అమెరికా చెప్పిన కట్టుకతలనే వల్లిస్తున్నాయి. ఒక పథకం ప్రకారం వెనిజులాలో తన తొత్తు మరియా కొరీనా మచాడోకు నోబెల్ బహుమతి ఇప్పించిన అమెరికా ఇప్పుడు ఆమెతో చిలుక పలుకులు పలికిస్తున్నది. పశ్చిమ దేశాల మీడియాకు అవే వేదవాక్కులుగా చెబుతున్నది. వెనిజులా మాదక ద్రవ్యాల కేంద్రంగా ఉన్నట్లు చివరికి అమెరికా సంస్థలు కూడా చెప్పలేదు. డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అడ్మినిస్ట్రేషన్ (డిఇఎ) తాజా నివేదికలో ఒక పేరాలో మాత్రమే పేర్కొన్నది. ఐరాస వంద పేజీల నివేదికలో ఒక్కసారి కూడా ప్రస్తావించలేదు. ఐరోపా సమాఖ్య నివేదికలో కూడా అంతే. అయినా సరే పశ్చిమ దేశాల మీడియాకు అవేవీ పట్టలేదు. మదురో నియంత అంటూ రోత పాటలను పాడుతున్నాయి. గత పాతిక సంవత్సరాలుగా వెనిజులా కొరకరాని కొయ్యగా తయారైంది. క్యూబా చమురు అవసరాలు తీరుస్తున్నది, పెద్ద మొత్తంలో చైనాకు సరఫరా చేస్తున్నది, ఒక్క వీటికే కాదు, ఎవరు వస్తే వారికి విక్రయిస్తున్నది. మన దేశం 2024లో 140 కోట్ల డాలర్ల మేర చమురు దిగుమతి చేసుకుంది. ట్రంప్ బెదిరించటంతో 2025లో 81 శాతం తగ్గించింది. ట్రంప్ ఎలాంటి శషభిషలు లేకుండా తన నిజస్వరూపాన్ని బయటపెట్టాడు. కట్టుకథలు చెప్పినా నమ్మే స్థితిలో ప్రపంచం లేదు, శాసించేదిగా అమెరికా లేదు. ఇప్పటికీ బలమైన శక్తిగా ఉన్నప్పటికీ అదుపు చేసే శక్తి దానికి లేదు. ఇంకా ఆలశ్యం చేస్తే ఉన్న పట్టుకూడా జారిపోయేట్లు ఉన్నదని భావించి అమెరికా తెగింపుకు దిగింది. భద్రతా మండలిలో ఒక శాశ్వత రాజ్యంగా ఉండి మరో సర్వసత్తాక దేశ అధ్యక్షుడిని కిడ్నాప్ చేసిందంటే ఐరాస ఉండీ లేనట్లే. తాను భాగస్వామిగా ఉండి నెలకొల్పిన అనేక సంస్థలు అనివార్యమై తనకే అడ్డుపడుతుండటంతో క్రమంగా అమెరికా వాటిని నాశనం చేస్తున్నది. వెనిజులాను ఆక్రమించటం దాని బలహీనతకు చిహ్నం తప్ప బలానికి కాదు. రష్యాను శాసించలేదని ఉక్రెయిన్ సంక్షోభం వెల్లడించింది. చైనా మిలిటరీ రీత్యా కూడా బలపడుతున్నది. ఈ రెండూ కలసి వాషింగ్టన్‌ను సవాలు చేస్తున్నాయి. అమెరికా ఎత్తుగడల గురించి రకరకాల అభిప్రాయాలు వెలువడుతున్నాయి. మదురోను పట్టుకోవటం కాదని, అసలు లక్ష్యం చైనా అన్నది వాటిలో ఒకటి. చైనాను దెబ్బ తీసేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, చిప్స్ అందకుండా ఇప్పటికే ఒక వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. ప్రపంచంలో చమురు దిగుమతి చేసుకొనే దేశాలలో చైనా అగ్రస్థానంలో ఉంది. వెనిజులా ఒక ప్రధాన సరఫరాదారు, అక్కడ చైనా పెట్టుబడులు కూడా ఉన్నాయి. అక్కడి చమురును స్వాధీనం చేసుకుంటే చైనాకు సరఫరా నిలిపివేయవచ్చు. మరో ప్రధాన సరఫరాదా రు ఇరాన్ మీద కూడా మిలిటరీ చర్య ద్వారా దాన్ని ఆక్రమించుకొనేం దుకు అమెరికా చూస్తున్నది. ఇదే సమయంలో మరో ప్రధాన వనరుగా ఉన్న రష్యాను కూడా చైనా నుంచి దూరం చేయాలనే ఎత్తుగడ ఉంది. దానిలో భాగంగానే ఉక్రెయిన్‌లో కోరిన ప్రాంతాలను అప్పగించేం దుకు కూడా సిద్ధపడుతున్నట్లు ట్రంప్ తీరుతెన్నులు ఉన్నాయి. అయితే అది జరగాలంటే అనేక చిక్కుముడులు ఉన్నాయి. అమెరికా చెలగాటం తమకు ప్రాణగండంగా ఐరోపా భావిస్తే ప్రపంచ రాజకీయాలే మరో మలుపు తిరుగుతాయి. మొత్తం మీద చెప్పాలంటే చైనాకు చమురు దొరక్కుండా చేయాలనే ఎత్తుగడలో అమెరికా ఉంది. భారత్ మీద తాను ఆగ్రహంగా ఉన్నట్లు వారికి తెలుసని ఈ సందర్భంగా ట్రంప్ చేసిన ప్రకటన నరేంద్ర మోడీని మరింతగా ఇరకాటంలోకి నెట్టింది. ఇప్పటికే ఆపరేషన్ సిందూర్‌ను తానే ఆపివేయించానని పదే పదే చెప్పిన ట్రంప్ వాణిజ్య ఒప్పందం గురించి ఇంకా పట్టుబడుతూనే ఉన్నాడు. ఒకవైపు పాకిస్తాన్, మరో వైపు నుంచి బంగ్లాదేశ్‌ను మన మీదకు ఉసిగొల్పుతున్నాడు. అమెరికా ఒక దేశాధ్యక్షుడిని పదవి నుంచి కూల్చివేయటం నికోలస్ మదురోతోనే ప్రారంభం కాలేదు. ఇదే ఆఖరిదీ కాబోదు. ఇలాంటివి ఎన్నో ఉదాహరణలు మన ముందున్నాయి. అమెరికా దుర్మార్గాలకిది పరాకాష్ట. యావత్ ప్రపంచం ఏకమై వీటిని వ్యతిరేకించాల్సిన అవసరం ఎంతైనా వుంది.

# వన మహోత్సవ కార్యక్రమాన్ని వర్చువల్ విధానంలో ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**- కిన్నెరసాని తెలంగాణకు ఊపిరితిత్తుల వంటిది -- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**- జిల్లాలో 55 లక్షల మొక్కల నాటడమే లక్ష్యం -- జిల్లా కలెక్టర్ అంకిత్**



**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో** (మూర్తి)రాష్ట్ర అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వన మహోత్సవ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గురువారం వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన హరిత కార్యక్రమాలతో పాటు కిన్నెరసాని వన్యప్రాణి నిర్వహణ కేంద్రంలో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలను కూడా వర్చువల్ విధానంలో ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో భాగంగా కిన్నెరసాని వన్యప్రాణి నిర్వహణ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి ముఖ్యమంత్రి ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. అనంతరం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం .45 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన సఫారీ వాహనాలు, ట్రెక్కింగ్ సౌకర్యం, బటర్‌ఫ్లై పార్క్, జింకల పార్కులో ఫీడింగ్ షెడ్, సీసీ రోడ్డు తదితర అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ అంకిత్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్ని రంగాల్లో ముందంజలో ఉన్న జిల్లాగా గుర్తింపు పొందిందన్నారు. రాష్ట్రంలోనే అత్యధిక అటవీ విస్తీర్ణం కలిగిన జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అని పేర్కొన్నారు. కిన్నెరసాని తెలంగాణకు ఊపిరితిత్తుల వంటిదని అన్నారు. అటవీ హక్కుల చట్టం ద్వారా గిరిజనులకు పోడు భూములపై హక్కులు కల్పించడంతో పాటు కొత్తగా అటవీ భూముల ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కిన్నెరసానిని మరింత అభివృద్ధి చేసి రాష్ట్రంలోని ప్రధాన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. కిన్నెరసానిలో తీగల వంతెన నిర్మాణం కోసం ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని, అద్దాల మేడ, జూ పార్కు, బోటు షికారు, పర్యాటక హోటల్ అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మణుగూరులోని వేడి నీటి గుంతల ప్రాంతం వరకు కిన్నెరసాని సఫారీ కారిడార్ ఏర్పాటు చేయడం ద్వారా పర్యాటక రంగానికి మరింత ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా అతి త్వరలో కొత్తగూడెం పట్టణానికి రూ.500 కోట్ల వ్యయంతో రింగ్ రోడ్డు, అతి పెద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి మంజూరుకు చర్యలు జరుగుతున్నాయని వెల్లడించారు. అటవీ సంపద పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, జిల్లాలో హరితాభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూలి జిల్లాలో సుమారు 50 శాతం భూభాగం అటవీ ప్రాంతంగా ఉందని, జిల్లా ప్రజల జీవన విధానం అడవులతో ముడిపడి ఉందన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 55 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు 42 శాఖలకు మొక్కల నాటే బాధ్యతలను కేటాయించామని చెప్పారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. గత 24 సంవత్సరాలతో పోలిస్తే ఈ సంవత్సరం రాత్రి ఉష్ణోగ్రతలు 35 డిగ్రీల సెల్సియస్‌కు పైగా నమోదవడం ఆందోళనకర విషయమని, పర్యావరణ సమతుల్యత కోసం విస్తృత స్థాయిలో మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు. ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు మొక్కల సంరక్షణపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. నాటిన మొక్కల్లో కనీసం 95 శాతం మొక్కలు వృక్షాలుగా ఎదిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని శాఖల సమన్వయంతో వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ... రాష్ట్రంలోనే అత్యధిక అటవీ విస్తీర్ణం కలిగిన జిల్లా భద్రాద్రి కొత్తగూడెం అని తెలిపారు. జిల్లాలో సుమారు ఎనిమిది లక్షల




ఎకరాల అటవీ భూమి ఉన్నదని పేర్కొన్నారు. గతంలో కొంత మేర అటవీ భూమిని కోల్పోయినప్పటికీ ప్రస్తుతం అటవీ సంపద పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. అభివృద్ధి, అటవీ సంరక్షణ, గిరిజనుల సంక్షేమం సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. పర్యాటక రంగ అభివృద్ధిలో భాగంగా కిన్నెరసానిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు .అనంతరం సఫారీ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సర్పంచ్ వజ్జా రామకృష్ణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, ఎఫ్డిఓ లు బాబు, చారి, తాసిల్దార్ ధారా ప్రసాద్,అటవీ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, ప్రకృతి ప్రేమికులు తదితరులు పాల్గొన్నారు.

# దుండిగల్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై శిక్షణ

**జూన్ 25 నుంచి ఇంటింటి గణన ప్రారంభం బీఎల్‌ఓలు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా పనిచేయాలి**

**వలసలు, మరణించిన ఓటర్ల వివరాలపై ప్రత్యేక దృష్టి అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితా విడుదల**




**దుండిగల్, జూన్ 18: ( నమస్తే భరత్ );**ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), సూపర్‌వైజర్లకు గురువారం దుండిగల్ సర్కిల్ కార్యాలయంలో ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. దుండిగల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణి కరణ్, గండిమైసమ్మ తహసీల్దార్ రాజేశ్వర్ రెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితత్వంతో రూపొందించేందుకు ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడంతో పాటు, ఓటర్ల జాబితాలోని లోపాలను సరిదిద్దడమే ప్రధాన లక్ష్యమన్నారు.వలస వెళ్లిన వారు, మరణించిన ఓటర్లు, ఒకటి కంటే ఎక్కువ ప్రాంతాల్లో పేర్లు నమోదైన ఓటర్ల వివరాల పరిశీలనలో బీఎల్‌ఓలు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సేకరించే సమాచారం ఖచ్చితంగా ఉండేలా ఇంటింటి సర్వేను నిబద్ధతతో నిర్వహించాలని ఆదేశించారు.సవరణ ప్రక్రియ షెడ్యూల్ వివరాలు...ఇంటింటి గణన (హౌస్ టు హౌస్ ఎన్యూమరేషన్): జూన్ 25 నుంచి జూలై 24 వరకు,ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ: జూలై 31, క్లెయిములు, అభ్యంతరాల స్వీకరణ: జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు, విచారణ, పరిష్కారాల ప్రక్రియ: జూలై 31 నుంచి సెప్టెంబర్ 28 వరకు, తుది ఓటర్ల జాబితా ప్రచురణ: అక్టోబర్



1,బీఎల్‌ఓల బాధ్యతలు..జూన్ 25 నుంచి ప్రతి ఇంటిని సందర్శించి, ముందస్తుగా ముద్రించిన ఎన్యూమరేషన్ ఫారమ్‌లను రెండు ప్రతుల్లో ఓటర్లకు అందజేయాలని అధికారులకు వివరించారు. ఫారమ్‌లను నింపడంలో అవసరమైన సహాయం అందించడంతో పాటు, పూర్తి చేసిన ఫారమ్‌లను సేకరించి ఒక ప్రతిని తమ వద్ద ఉంచుకుని, మరో ప్రతిపై రసీదు జారీ చేసి ఓటర్లకు అందించాలని సూచించారు. అలాగే, భారత ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్ ద్వారా కూడా ఓటర్లు తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని సూపర్‌వైజర్లు, బీఎల్‌ఓలు, ఎన్నికల సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని సవరణ ప్రక్రియకు సంబంధించిన అంశాలపై అవగాహన పొందారు.

## మైనర్లకు మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు.

**- 'కొప్టా', 'జెజె' యాక్ట్ కింద కేసులు నమోదు**

**- ఇన్స్పెక్టర్ (ఎస్సై) గంద్రాతి సతీష్**



నమస్తే భారత్ :-మరిపెడ మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలోని పలు పాన్ షాపులపై గురువారం స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్సై) గంద్రాతి సతీష్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వ్యాపారాలను, నిషేధిత పదార్థాల విక్రయాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టారు.పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఉన్న పాన్ షాపులను క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్సై, నిషేధిత గుట్కా, ఖైనీ, ఇతర మత్తు పదార్థాల నిల్వలు మరియు విక్రయాలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా ఎస్సై గంద్రాతి సతీష్ మాట్లాడుతూ.. చట్టవిరుద్ధంగా నిషేధిత వస్తువులను విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యంతో ఆటలాడితే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని హెచ్చరించారు. ముఖ్యంగా కొంతమంది వ్యాపారులు మైనర్లకు (చిన్నారులకు) కూడా ఇటువంటి మత్తు పదార్థాలను విక్రయిస్తున్నట్లు ఆధారాలు లభ్యమయ్యాయని తెలిపారు. మైనర్లకు వీటిని అమ్మినట్లు రుజువులు ఉండటంతో సదరు వ్యాపారులపై కొప్టా యాక్ట్ మరియు జెజె యాక్ట్ జువైనల్ జస్టిస్ చట్టం) కింద కేసులు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.యువత మరియు చిన్నారుల భవిష్యత్తును, ఆరోగ్యాన్ని నాశనం చేసే ఇలాంటి పదార్థాల విక్రయాలను పూర్తిగా అరికట్టేందుకు మరిపెడ పట్టణ వ్యాప్తంగా ఈ ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించే వ్యాపారులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ తనిఖీల్లో ఎస్సైతో పాటు స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యోగతో ఆరోగ్యం.. హోమియోతో సంపూర్ణ జీవనం

**- బౌరంపేటలో అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లపై అవగాహన సమావేశం**

**- కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో ఆయుష్ సేవలు**

**- యోగ సాధనతో ఆరోగ్యకర జీవనశైలి సాధ్యమన్న నాయకులు**

**- యోగాకు ప్రపంచ గుర్తింపు తీసుకొచ్చిన ప్రధాని మోదీ**

**- ప్రజలు ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు**






**బౌరంపేట, జూన్ 18: ( నమస్తే భారత్ );**జూన్ 21న నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని బౌరంపేట వార్డు కార్యాలయంలో ఆయుష్ శాఖ ప్రతినిధులు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పీసరి బాలమణి కృష్ణారెడ్డి, డాక్టర్ కళావతి, డాక్టర్ రాజమోహన్, ఫార్మసిస్ట్ భాగ్యలక్ష్మి, యోగా ఉపాధ్యాయులు సాయికృష్ణ, శిరీష, బీజేపీ నాయకులు డి. సీతారాం రెడ్డి, నల్ల రాజిరెడ్డి, మహిళలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ బౌరంపేట గ్రామంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో ఆయుష్ పథకం కింద హోమియోపతి ఆరోగ్య కేంద్రం, ఆశా ఆరోగ్య కేంద్రం, యోగ కేంద్రం విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెండేళ్ల క్రితం ప్రారంభమైన యోగ కేంద్రంలో ప్రస్తుతం సుమారు 30 మంది శిక్షణ పొందుతున్నారని, వచ్చే ఏడాదికి 100 మందికి పైగా హాజరు లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ప్రజలు ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యక్రమాలను



సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యోగ అనేది భారతీయ ఋషులు, మునుల తపస్సు ఫలితమని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగ గొప్ప సాధనమని ఆయన పేర్కొన్నారు. భారతీయ సంపదైన యోగాకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తీసుకొచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ కృషితో జూన్ 21ను అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించడం ప్రతి భారతీయుడికి గర్వకారణమన్నారు. గత దశాబ్ద కాలంగా యోగాపై ప్రజల్లో అవగాహన పెరిగి, యోగ సాధనతో పాటు ఉపాధి అవకాశాలు కూడా విస్తరించాయని చెప్పారు. హోమియోపతి వైద్యులు మాట్లాడుతూ యోగ ఆరోగ్యానికి పునాది అయితే, హోమియోపతి దానికి తోడ్పాటుగా నిలుస్తుందని తెలిపారు. మానసిక ఆరోగ్య సమస్యల నివారణలో యోగ, హోమియోపతి రెండూ కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలనే ప్రభుత్వ లక్ష్యంతో ఈ అవగాహన సమావేశాన్ని నిర్వహించినట్లు వివరించారు.

## నూతనంగా మహబూబాబాద్ జిల్లా మిషన్ భగీరథ కార్మిక సంఘం

**- శానం ఉపేందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి**




**నమస్తే భారత్ :-**మరిపెడ మహబూబాబాద్ జిల్లా మిషన్ భగీరథ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న గౌరవనీయ కమిటీ సభ్యులకు, జిల్లా నాయకత్వానికి, అలాగే అన్ని మండలాల నా తోటి కార్మిక మిత్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు .తెలియజే స్తున్నాను.నాపై ఉంచిన నమ్మకం, విశ్వాసం మరియు బాధ్యతను పూర్తిగా గుర్తించి, కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సమస్యల పరిష్కారం మరియు సంఘ బలోపేతం కోసం అంకితభావంతో పని చేస్తానని హామీ ఇస్తున్నాను.మనందరం ఐక్యంగా ముందుకు సాగి, మిషన్ భగీరథ కార్మికుల న్యాయమైన డిమాండ్లు సాధించే వరకు పోరాట పథంలో కలిసి నడుద్దాం.కార్మిక ఐక్యతే మన బలం -- సంఘటిత పోరాటమే మన విజయం.మనం చేయబోయే అన్ని కార్యక్రమాలకు మీరందరూ పూర్తి మద్దతుగా నిలబడాలి

# కాలంతో పోటీకి జీడిమెట్ల పోలీసులు సిద్ధం

**- కంప్యూటర్ శిక్షణతో సాంకేతిక నైపుణ్యాల పెంపు - ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలే లక్ష్యం - ఆధునిక సాంకేతికతపై అవగాహన పెంచుకుంటున్న పోలీసులు**

**- వ్యాక్సాన్ ఇంటర్నేషనల్ స్కూల్" సహకారానికి ఎస్‌హెచ్‌వో గడ్డం మల్లేష్ కృతజ్ఞతలు**

**- శిక్షణ పొందుతున్న పోలీసు సిబ్బందికి అభినందనలు**






**జీడిమెట్ల, జూన్ 18 ( నమస్తే భరత్ ):** మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ప్రజలకు మరింత వేగవంతమైన, సమర్థవంతమైన సేవలు అందించాలనే లక్ష్యంతో జీడిమెట్ల పోలీసు సిబ్బంది కంప్యూటర్ శిక్షణ పొందుతున్నారు. నేటి డిజిటల్ యుగంలో పోలీసు వ్యవస్థలో కంప్యూటర్ పరిజ్ఞానం అత్యంత కీలకమని గుర్తించిన అధికారులు సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో గడ్డం మల్లేష్ మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించడం ద్వారా పోలీసు సేవల నాణ్యత మరింత మెరుగుపడుతుందని తెలిపారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడంతో పాటు శాఖాపరమైన పనులను మరింత సమర్థంగా నిర్వహించేందుకు కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కంప్యూటర్ శిక్షణలో పాల్గొంటున్న జీడిమెట్ల పోలీసు సిబ్బందిని ఆయన అభినందించారు. భవిష్యత్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. అలాగే పోలీసు సిబ్బందికి కంప్యూటర్ శిక్షణ అందించడంలో సహకరించిన వ్యాక్సన్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యానికి ఎస్‌హెచ్‌వో గడ్డం మల్లేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పోలీసు శాఖకు విద్యాసంస్థలు అందిస్తున్న సహకారం సమాజాభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ కాలంతో పోటీ పడేందుకు జీడిమెట్ల పోలీసులు తీసుకుంటున్న ఈ ముందడుగు ప్రజల నుంచి ప్రశంసలు అందుకుంటోంది.

# వీరాపురం ఇసుక రీచ్, పోడు భూముల సమస్యలపై ఎమ్మెల్సీ కోదండరాంని కలిసిన ఆదివాసి తుడుం దెబ్బ నాయకులు

**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గిరిజనులకు సంబంధించిన పలు కీలక సమస్యలపై తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అలెం కోటి, తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్తి రాజు, తుడుం దెబ్బ జాతీయ ఉపాధ్యక్షులు కోడేం వెంకటేశ్వర్లు వారి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంని కలిసి వినతిపత్రం సమర్పించి పలు విషయాలు పై చర్చించారు. ఈ సందర్భంగా వీరాపురం ఇసుక రీచ్‌కు సంబంధించి ప్రస్తుతం రెండు గిరిజన సహకార సంఘాల మధ్య కొనసాగుతున్న వివాదాన్ని గిరిజనుల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని నిష్పాక్షికంగా పరిష్కరించాలని నాయకులు కోరారు. రెండు ఆదివాసి సంఘాలకు సమన్యాయం జరిగే విధంగా ప్రభుత్వం సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, ఆదివాసి జీవనోపాధికి సంబంధించిన పోడు భూముల సమస్యలను, 50 సంవత్సరములుగా ఎస్టీ జాబితాలో అక్రమంగా కొనసాగుతున్న చట్టబద్ధతలేని లంబాడీల విద్య ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్ల దోపిడి, ఏజెన్సీ ప్రాంతానికి విపరీతమైన వలసలపై తుడుందెబ్బ ఇటీవల చేపట్టిన ఉద్యమకార్యచరణపై ప్రొఫెసర్ కోదండరాం గారి దృష్టికి



తీసుకెళ్లారు. పోడు భూములపై ఆధారపడి జీవిస్తున్న గిరిజన కుటుంబాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో లిశ్రీగిరి లక్ష్మి ఇసుక క్వారీ ట్రైబల్ లేబర్ కాంట్రాక్ట్ కో-ఆపరేటివ్ సొసైటీ సభ్యులు పాల్గొని, వీరాపురం రీచ్ అంశానికి సంబంధించిన తమ సమస్యలను ఆదివాసి మహిళల జీవనోపాధికి సంబంధించిన అంశాలను వివరించారు. ఆదివాసి హక్కులు, జీవనోపాధి, పోడు భూముల పరిరక్షణ మరియు సామాజిక ఐక్యతకు సంబంధించిన అంశాలపై తగిన చర్యలు తీసుకునేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రములను సమర్పించారు. ఈ సమస్యలపై సాధ్యమైనంత తొందరలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ప్రొఫెసర్ కోదండరాం ఈ సందర్భంగా హామీ ఇచ్చారు

శుక్రవారం, జూన్,19, 2026 | నమస్తే భారత్ తెలుగు దినపత్రిక NAMASTHE BHARAT TELUGU DAILY | 5

# వర్షాల ముందే యంత్రాంగం అప్రమత్తం..!

**- జీడిమెట్ల సర్కిల్‌లో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం**

**- నీటిమునిగే ప్రాంతాలు, డ్రైనేజీ నిర్వహణపై ప్రత్యేక దృష్టి**

**- ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలకు ఆదేశాలు**

**- అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు శాఖల సమన్వయంపై దృష్టి**




**కుత్బుల్లాపూర్, జూన్ 18 ( నమస్తే భరత్ ):** వర్షాకాలంలో తలెత్తే సమస్యలను ముందుగానే గుర్తించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని జీడిమెట్ల సర్కిల్ పరిధిలోని వివిధ శాఖల అధికారులకు డిప్యూటీ కమిషనర్ (డీసీ–55) సూచించారు. ఈ మేరకు గురువారం జీడిమెట్ల సర్కిల్ కార్యాలయంలోని డిప్యూటీ కమిషనర్ ఛాంబర్‌లో సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సర్కిల్ పరిధిలో వర్షాల సమయంలో నీటిమునిగే ప్రాంతాలు, వర్షపు నీటి పారుదల వ్యవస్థ, డ్రైనేజీల నిర్వహణ, విద్యుత్ సరఫరా భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, అత్యవసర సేవల సమన్వయం వంటి అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టడం ద్వారా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. వర్షాల కారణంగా ఏర్పడే అత్యవసర పరిస్థితుల్లో శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని డిప్యూటీ కమిషనర్ పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించి సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా నీటిమునిగే ప్రాంతాలు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ భద్రత అంశాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. అదేవిధంగా వర్షాకాలంలో ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు అత్యవసర సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎలక్ట్రికల్ ఏడీ శ్రీకాంత్, నర్సింహారావు, బి. మధుసూదన్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు, వివిధ శాఖల అధికారులు, జీహెచ్‌ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు. వర్షాకాల అత్యవసర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు.



# పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రెడ్డిల సహకారంతో

**- నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తాం**

**- కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మడిపల్లి మాజీ ఎంపీటీసీ జక్కా మహబూబ్ రెడ్డి**




**నమస్తే భారత్ :**–తొర్రూరుపాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రెడ్డిల సహకారంతో మండలంలోని పలు గ్రామాలలో నిరుపేద కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా నిలుస్తామని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మడిపల్లి మాజీ ఎంపీటీసీ జక్కా మహబూబ్ రెడ్డి అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన కేతిరెడ్డి వెంకటరెడ్డి ఇటీవల మృతి చెందారు. గుర్తూరు గ్రామానికి చెందిన జడల నవీన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు జక్కా మహబూబ్ రెడ్డి,జక్కా ఇంద్రసేనారెడ్డిలు గురువారం బాధిత కుటుంబాలను సందర్శించి వెంకట్ రెడ్డి,నవీన్ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రెండు బాధిత కుటుంబ సభ్యులకు రూ.6 వేలు,50 కేజీల బియ్యం అందజేశారు. మడిపల్లి గ్రామానికి చెందిన వార్డు సభ్యులు మహంకాళి సంపత్ ఇటీవల అనారోగ్య సమస్యతో చికిత్స పొందడంతో ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మహబూబ్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేద బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే యశస్విని,ఝాన్సీ రెడ్డిల సహకారంతో అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. పేదలను ప్రతి ఒక్కరు ఆదుకోవాలని అన్నారు. పేదలకు ప్రభుత్వం తరఫున అందే సంక్షేమ పథకాలు సకాలంలో అందించే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తూరు గ్రామ సర్పంచ్ ఇసంపల్లి కవిత బాలకృష్ణ,మాజీ సర్పంచ్ రవీంద్ర చారి,మడిపెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెన్నం సోమిరెడ్డి, మాజీ సర్పంచ్ రావుల వెంకటరెడ్డి,రావుల శ్రీనివాస్ రెడ్డి,జక్క యాకుబ్ రెడ్డి,పోరెడ్డి ఆగి రెడ్డి, ఉమగాని శీను, ఉప్పలయ్య, అశోక్, కుమార్, ఈశ్వర్,ఎమ్మార్పీఎస్ వెంకన్న, చిరబోయిన రవి యాదవ్,యర్రం రాజు యాదవ్,మహంకాళి మోహన్, మహంకాళి మురళి,గిద్దె రవి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కని కలిసి గిరిజన సమస్యలపై వినతిపత్రం సమర్పించిన ఆదివాసి నాయకులు





**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అలెం కోటి, తుడుం దెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్తి రాజు, తుడుం దెబ్బ జాతీయ ఉపాధ్యక్షులు కోడేం వెంకటేశ్వర్లు వారి ఆధ్వర్యంలోలి గౌరవ పంచాయతీరాజ్ శాఖ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి దనసరి అనసూయ (సీతక్క) గారిని కలిసి ఆదివాసులకు సంబంధించిన పలు కీలక సమస్యలపై వినతిపత్రం సమర్పించి చర్చించారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వీరాపురం ఇసుక రీచ్‌కు సంబంధించి రెండు గిరిజన సహకార సంఘాల మధ్య కొనసాగుతున్న వివాదాన్ని పరిష్కరించి, గిరిజన సంఘాలకు సమన్యాయం జరిగే విధంగా ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని నాయకులు కోరారు. అదేవిధంగా గిరి వికాస్ పథకం అమలులో ఉన్న సమస్యలు, గిరిజన గ్రామాల్లో తాగునీటి అవసరాల కోసం కొత్త బోర్లు మంజూరు చేయడం, పోడు భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించడం, అర్హులైన ఆదివాసులకు భూ హక్కులు కల్పించడం వంటి అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గిరిజన యువత నిరుద్యోగ సమస్యను ప్రస్తావిస్తూ, ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాల్లో ఉపాధి అవకాశాలు పెంచాలని, ప్రత్యేక నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆదివాసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో శ్రీగిరి లక్ష్మి ఇసుక క్వారీ ట్రైబల్ లేబర్ కాంట్రాక్ట్ కో–ఆపరేటివ్ సొసైటీ సభ్యులు కూడా పాల్గొని, గిరిజన మహిళల జీవనోపాధి, వీరాపురం రీచ్ అంశం మరియు గ్రామీణ సమస్యలకు సంబంధించిన విషయాలను మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క గారు గిరిజనుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఆదివాసి హక్కులు, జీవనోపాధి, పోడు భూములు, తాగునీటి సౌకర్యాలు మరియు యువత ఉపాధి అవకాశాల కోసం తమ పోరాటం కొనసాగుతుందని ఆదివాసి నాయకులు స్పష్టం చేశారు.

# బీఆర్ఎస్వీ నాయకుడిని పోలీస్ స్టేషన్‌కు తరలించడంపై నిరసన

**- ఎటువంటి కార్యక్రమం లేకపోయినా నిర్బంధించారని కొర్ర ప్రవీణ్ నాయక్ ఆరోపణ**

**- విద్యార్థి నాయకుల వేధింపులు ఆపాలని ప్రభుత్వానికి డిమాండ్**



**కుత్బుల్లాపూర్, జూన్ 18 నమస్తే భరత్:** ఎటువంటి ముట్టడులు, ధర్నాలు లేదా రాజకీయ పార్టీ కార్యక్రమాలు లేకపోయినా బీఆర్ఎస్వీ నాయకుడు కొర్ర ప్రవీణ్ నాయక్‌ను పోలీసులు గురువారం ఉదయం ఆయన నివాసానికి వెళ్లి దుండిగల్ పోలీస్ స్టేషన్‌కు తరలించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న నాయకులపై కేసులు నమోదు చేయడం, వారిని తరచూ పోలీస్ స్టేషన్లకు పిలిపించడం, వేధింపులకు గురిచేయడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఎటువంటి కార్యక్రమాలు లేని రోజున కూడా పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లడం అన్యాయమని విమర్శించారు. విద్యార్థుల హక్కులు, విద్యా సమస్యలపై ప్రశ్నిస్తున్న నాయకులను అణచివేసే ప్రయత్నాలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన అన్నారు. ప్రశ్నించే గొంతులను అణచివేయడం కంటే విద్యార్థులు, తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనంగా కనిపిస్తున్నాయని ఆయన వ్యాఖ్యానిం చారు . బీఆర్ఎస్వీ నాయకులు, కార్యకర్తలపై నమోదవుతున్న కేసులు, వేధింపులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అక్రమ నిర్బంధాలు, తప్పుడు కేసుల రాజకీయాలకు స్వస్తి పలికి ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్వీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కొర్ర ప్రవీణ్ నాయక్ కోరారు.

# పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన విద్య అందించడమే మా లక్ష్యం

**- జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లేనినా**



**నమస్తే భారత్:** పాల్వంచ ప్రాజెక్టు, లక్ష్మీదేవిపల్లి సెక్టార్, ఇంద్రానగర్ అంగన్వాడి కేంద్రం నందు "అమ్మమాట అంగనవాడి బాట" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా సంక్షేమ అధికారిని జె.స్వర్ణలత లేనినా మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో నమోదు అయ్యే లబ్ధిదారులకు పౌష్టిక ఆహారంతో పాటు నాణ్యమైన విద్యను అందించాలని, ఈ యొక్క "అమ్మ మాట అంగనవాడి బాట" కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్న సేవలపై విస్తృత ప్రచారం నిర్వహించి లబ్ధిదారుల సంఖ్య పెరిగే విధంగా ప్రతి ఒక్క అంగన్వాడీ టీచర్ కృషి చేయాలని తెలిపారు. మొదటి 1000 రోజుల తల్లి బిడ్డల సంరక్షణ ధ్యేయంగా ప్రతి అంగనవాడి కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్య, ఆటపాటలతో కూడిన విద్యను అందించడం, అంగన్వాడి కేంద్రాలలో పెరటి తోట పెంపకం ద్వారా వచ్చే రాబడిని నమోదైన లబ్ధిదారులకు అందజేయాలని, జిల్లాలో ఏ ఒక్క అంగన్వాడి కేంద్రాలలో తీవ్ర పోషణ లోపం, అతి తీవ్ర పోషణ లోపంతో బాధపడే వారి సంఖ్య తగ్గించే వరకు అంగనవాడి టీచర్లు అహర్నిశలు కష్టపడాలని, ప్రతి నెల క్రమం తప్పకుండా పిల్లల ఎత్తు బరువులు చూచి వారి ఆరోగ్య సంరక్షణ కోసమై వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి భాగస్వాములు కావాలని కోరారు. ఈ అమ్మ మాట అంగనవాడి బాట కార్యక్రమంలో భాగంగా జిల్లా సంక్షేమ అధికారిని మరియు స్థానిక సర్పంచ్ ద్వారా లక్ష్మీదేవిపల్లి సెక్టర్ లో అంగన్వాడీ కేంద్రాలలో నమోదైన చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం తో పాటు, నాణ్యతతో కూడిన యూనిఫామ్లు, విద్యారంభం సర్టిఫికెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్వంచ ప్రాజెక్టు సిడిపిఓ లక్ష్మీప్రసన్న, శ్రీనగర్ పంచాయతీ సర్పంచ్ రాణి, లక్ష్మీదేవిపల్లి సెక్టార్ సూపర్వైజర్ రమాదేవి, నేషనల్ న్యూట్రిషన్ మిషన్ జిల్లా సమన్వయకర్త సంపత్, మహిళా సాధికారిత జిల్లా కోఆర్డినేటర్ రూప సంతోషి, అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు స్థానిక సంస్థల ప్రజాప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలపై పర్యావ'రణం'

# ఇది నేల కోతకు సంకేతం




మానవాళి అభివృద్ధిలో పర్యావరణానిది కీలకపాత్ర. అది ఎంత ఆరోగ్యంగా ఉంటే, మనం కూడా అంత ఆరోగ్యంగా ఉంటాం. మన చుట్టూ ఉన్న జీవ, నిర్జీవ అంశాలన్నింటినీ పర్యావరణం అంటారు. పర్యావరణ ఆరోగ్యం అనేది ప్రజారోగ్యంలోని అతిపెద్ద రంగాలలో ఒకటి. ఒక ప్రాంతంలోని భౌతిక, రసాయన, సాంస్కృతిక వాతావరణం, ఆ ప్రాంత పర్యావరణ ఆరోగ్యాన్ని సూచిస్తుంది. ఇది ఆ ప్రాంతంలోని కాలుష్య స్థాయి, జీవావరణ వైవిధ్యం, పరిశుభ్రమైన తాగునీరు లభ్యత, పారిశుధ్య పరిస్థితులు, వ్యవసాయ ఉత్పాదకత వంటి వాటిపై ఆధారపడి ఉంటుంది. పర్యావరణ సమస్యల కారణంగా ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 1.6 కోట్లకు పైగా మరణాలు సంభవిస్తున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదించింది. అంతేకాక, వందకు పైగా అనారోగ్యాలు పర్యావరణ ఆరోగ్య సమస్యలతో నేరుగా ముడిపడి ఉన్నాయని కూడా ఆ నివేదిక పేర్కొంది. 155 దేశాలు తమ పౌరులకు ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించే హక్కును కల్పించినప్పటికీ, భూమి, గాలి, నీరు, రసాయన కాలుష్యం వంటి "పర్యావరణ ప్రమాదాల" వల్ల 23 శాతం మరణాలు సంభవిస్తున్నాయి. పర్యావరణ మార్పులు ప్రజల జీవనోపాధికి, ఆహార భద్రతకు ముప్పు తెస్తున్నాయి. ప్రపంచంలోని అతిపెద్ద పర్యావరణ సమస్యలలో వాయు కాలుష్యం ఒకటి. దీని కారణంగా ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 42 లక్షల నుంచి 70 లక్షల మంది మరణిస్తున్నట్టు అంచనా. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, ప్రతి పది మందిలో తొమ్మిది మంది అధిక కాలుష్య కారకాలను కలిగి ఉన్న గాలిని పీల్చుకుంటున్నారు. నేడు ఢిల్లీ పరిస్థితి చూశాం. ప్రజలు ఇంట్లో కూడా మాస్కుతోనే జీవిస్తున్నారు. వీరిని కాపాడుకోవాల్సిన బాధ్యత పాలకులదే కదా. మరో ముఖ్యమైన సమస్య ఏమిటంటే, భూమిపై సముద్ర మట్టం సంవత్సరానికి సగటున 3.2 మి.మీ పెరుగుతోంది. ఈ శతాబ్దం చివరి నాటికి అది దాదాపు 0.7 మీటర్ల వరకు పెరిగే అవకాశం ఉందని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ పెరుగుదల వల్ల సముద్ర తీర ప్రాంతాలు ముంపునకు గురై, సుమారు 34 కోట్ల నుంచి 48 కోట్ల మంది సురక్షిత ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వస్తుంది. ప్రతి గంటకు 300 ఫుట్‌బాల్ మైదానాల పరిమాణంలో అడవులు నరికివేయబడుతున్నాయి. ఇలాగే కొనసాగితే, 2030 నాటికి ఇ ప్పుడున్న అడవులలో కేవలం పదిశాతం మాత్రమే మిగిలి ఉండవచ్చు. మహాస ముద్రాలు భూమి వాతావరణంలోకి విడుదలయ్యే కార్బన్ డయాక్సైడ్‌లో 30శాతం గ్రహిస్తాయి. అధిక కార్బన్ డయాక్సైడ్ వల్ల సముద్ర జలాలు ఆమ్లీకరణకు గురవుతున్నాయి. దీనివల్ల 2050 నాటికి పగడపు దిబ్బలు పూర్తిగా తుడిచి పెట్టుకుపోయే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఆరోగ్యకరమైన నేలలో కనీసం 3 నుంచి 6శాతం సేంద్రీయ పదార్థం ఉంటుంది. కానీ ప్రపంచంలో చాలా చోట్ల ఇది ఉండాల్సిన దాని కంటే చాలా తక్కువగా ఉంది. ఇది నేల కోతకు సంకేతం. ఈ పని కోసం అనేక కోణాల నుండి ప్రయత్నాలు అవసరం. పర్యావరణాన్ని పరిరక్షంచడానికి ప్రభుత్వం కొత్త నియమాలను రూపొందించాలి. ప్రస్తుతం ఉన్న చట్టాలను కచ్చితంగా అమలు చేయాలి. గాలి, నీటి కాలుష్యం, వ్యర్థ పదార్థాల నిర్వహణ, జీవవైవిధ్యం వంటి విషయాలకు సంబంధించిన నియమాలను మరింత పటిష్టం చేయాలి.

## కుప్పం విమానాశ్రయానికి

# తొలగిని అడ్డంకులు..!

**- భూసేకరణపై పిటిషన్లు కొట్టివేసిన సుప్రీం**



చిత్తూరు: చిత్తూరు జిల్లాలో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న కుప్పం విమానాశ్రయ ప్రాజెక్టుకు పెద్ద ఊరట లభించింది. భూసేకరణపై కొనసాగుతున్న న్యాయపరమైన వివాదాలకు ముగింపు పలుకుతూ సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. కుప్పం విమానాశ్రయం కోసం చేపట్టిన భూసేకరణను సవాల్ చేస్తూ దాఖలైన స్పెషల్ లీవ్ పిటిషన్ ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీంతో ముందుగా ఏపీ హై కోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈప్రాజెక్టు కోసం సుమారు 150 ఎకరాల భూమిని సేకరించేందుకు చిత్తూరు జిల్లా కలెక్టర్ జారీ చేసిన నాలుగు నోటిఫికేషన్లు చట్టబద్ధమేనని సుప్రీంకోర్టు తేల్చింది. భూమి అనుకూలతపై సరైన ఆధారాలు లేవంటూ చక్రపాణి రెడ్డి, ఇతరులు చేసిన వాదనలను కోర్టు తిరస్కరించింది. ఈ కేసుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఇతర అనుబంధ పిటిషన్లు కూడా ముగిసినట్లు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దీంతో ఈ ప్రాజెక్టుకు ఉన్న న్యాయపరమైన అన్ని అడ్డంకులు పూర్తిగా తొలగిపోయాయి. ఈ తీర్పుతో కుప్పం విమానాశ్రయ పనులు త్వరలోనే వేగవంతం కానున్నాయి.

# ‘ఎక్స్‌కా’ యంత్రాలు వచ్చేస్తున్నాయి...



హైదరాబాద్ : సచివాలయ లో శనివారం వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును కలిసి ఎర్తకాన్ ఎక్స్‌పో-2026లో తమ స్టాల్ ఆవిష్కరణకు ఆహ్వానించిన ఎక్స్‌కా మెషీన్స్ వ్యవస్థాపకులు కృష్ణ కొల్లూరి, సిద్ధార్థ పొలిశెట్టి , కౌండిన్య అచ్యుతుని ఎక్స్‌కా మెషీన్స్ స్టాల్, యంత్రాల ఆవిష్కరణకు మంత్రి తుమ్మలకు ఆహ్వానం దేశీయ అవసరాలకు అనువైన మినీ తవ్వకం యంత్రాలు వ్యవసాయం, మైనింగ్, నిర్మాణ, మున్సిపల్ రంగాలకు ఉపయుక్తం ఎక్స్‌కా మెషీన్స్ వ్యవస్థాపకుల వెల్లడి

ఎర్తకాన్ ఎక్స్‌పో -2026లో ఎక్స్‌కా మెషీన్స్ ఏర్పాటు చేయనున్న స్టాల్, యంత్రాల అధికారిక ఆవిష్కరణ కా ర్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును ఆ సంస్థ వ్యవస్థాపకులు కృష్ణ కొల్లూరి, సిద్ధార్థ పొలిశెట్టి, కౌండిన్య అచ్యుతుని ఆహ్వానించారు. ఈ మేరకు శనివారం సచివాలయంలో వారు మంత్రిని కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ ఎక్స్‌పో జూన్ 19,20,21 తేదీలలో హైదరాబాద్‌లో హైటెక్స్‌లో నిర్వహించనున్నారు.ప్రపంచ స్థా యి సమాచార సాంకేతిక, భారీ యంత్రాల రంగ అనుభవంతో తిరిగి వచ్చిన తెలుగు యువ పారిశ్రామికవేత్తలు ఈ సంస్థను నెలకొల్పారు.

భా రతీయ అవసరాలకు అనుగుణంగా తవ్వే మినీ యంత్రాలు, స్కిడ్ స్టీర్ లో దర్ల తయారీపై తమ ఎక్స్‌కా మెషీన్స్ దృష్టి సారించినట్లు ఈ సంస్థ వ్యవస్థాపకులు ఈ సందర్భంగా వివరించారు. తమ సంస్థ తయారు చేసిన యంత్రాలు వ్యవసాయం, మున్సిపల్ పనులు, మైనింగ్ వంటి చిన్న స్థా యి నిర్మాణ రంగాలకు అనువైనవని వారు తెలిపారు. ఆధునిక సాంకేతి క పరిజ్ఞానంతో రూపొందించిన ఈ యంత్రాలు మార్కెట్‌లో అందుబా టు ధరలకు అందించడమే తమ సంస్థ లక్ష్యమని ఎక్స్‌కా మెషీన్స్ వ్యవస్థాపకులు కృష్ణ కొల్లూరి, సిద్ధార్థ పొలిశెట్టి , కౌండిన్య అచ్యుతుని పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై తమ నూతన ప్రస్థానానికి ఆశీస్సులు, ప్రోత్సాహాన్ని అందించాల్సిందిగా వారు మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు విజ్ఞప్తి చేశారు.

## రూ. 30,000 లోపు తొలి ఫ్లిప్ ఫోన్ లాంచ్



ఎఐం స్మార్ట్‌ఫోన్ తన సరికొత్త నోవాఫ్లిప్ 5జీని 29,999 రూపాయలకే విడుదల చేసింది. తక్కువ ధరలో ఫ్లిప్ ఫోన్లను సామాన్యులకు అందుబాటులోకి తెచ్చామని సంస్థ సిఇఒ మాధవ్ శేత్ తెలిపారు. దీనిలో 6.78 అంగుళాల అమోల్డ్ డిస్‌ప్లే, 3.0 అంగుళాల కవర్ స్క్రీన్ ఉన్నాయి.

50ఎంపి వెనుక కెమెరా, 32ఎంపి సెల్ఫీ కెమెరాతో పాటు డైమెన్సిటీ 7300ఎక్స్ చిప్‌సెట్ వాడారు. 4325 ఎంఎహెచ్ బ్యాటరీ కలిగిన ఈ ఫోన్ విక్రయాలు మే 8 నుండి ఫ్లిప్‌కార్ట్‌లో ప్రారంభమవుతాయి.

## రూ.15 లక్షల బడ్జెట్‌లో మార్కెట్‌లో ఉన్న టాప్ ఎస్‌యూవీలు



భారతదేశ ఆటో మొబైల్ మార్కెట్లో రూ.15 లక్షల కంటే తక్కువ ధరకే అనేక ఎస్‌యూవీలు అందుబాటులో ఉన్నాయి. మహీంద్రా, టాటా మోటార్స్, మారుతి సుజుకి వంటి ప్రధాన కంపెనీలు ఈ బడ్జెట్‌లో అనేక ఎంపికలను అందిస్తున్నాయి. ఈ ఎస్‌యూవీలలో ఇప్పుడు పనోరమిక్ సన్‌రూఫ్‌లు, వెంటిలేటెడ్ సీట్లు (కూల్డ్ సీట్లు) చాణూరూ వంటి సెఫ్టి ఫీచర్లు ఉన్నాయి. ఈ నేపథ్యంలో రూ.15 లక్షల లోపు కొత్త ఎస్‌యూవీ కొనాలని ప్లాన్ చేస్తుంటే మార్కెట్లో అనేక ఎంపికలు ఉన్నాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం.

భారతదేశంలో రూ.15 లక్షల లోపు ఎస్‌యూవీ విభాగంలో అత్యంత సరసమైన ఎంపికలలో కియా సోనెట్ ఒకటి. ఇది 82ఎప్ట్రజూ,115 చీఎ ఉత్పత్తి చేసే 1.2-లీటర్ నాచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజన్‌తో లేదా 118 ఎప్ట్రజూ, 172 చీఎ ఉత్పత్తి చేసే 1.0-లీటర్ టర్బో-పెట్రోల్ ఇంజన్‌తో వస్తుంది. ఇది 6-స్పీడ్ ఇంటెలిజెంట్ మాన్యువల్ (ఱమీ) లేదా 7-స్పీడ్ డ్యూయల్-క్లచ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ ఆప్షన్‌తో కూడా వస్తుంది. కియా సోనెట్‌లో డీజిల్ ఇంజన్ ఆప్షన్‌ను కూడా అందిస్తోంది. ఇందులో 1.5-లీటర్ (114.4 ఎప్ట్రజూ/250 చీఎ) ఇంజన్‌ను 6-స్పీడ్ మాన్యువల్, ఱమీ, లేదా టార్క్ కన్వర్టర్ ఆటోమేటిక్ (ూు) ట్రాన్స్‌మిషన్‌తో జత చేశారు. కాగా, దీని బేస్ వేరియంట్ ధర రూ.7.32 లక్షలు నుండి ప్రారంభమవుతుంది.

రూ.15 లక్షల లోపు కొనుగోలుదారుల కోసం మరో ఫీచర్-రిచ్ ఎస్‌యూవీ నెక్సాన్. 2017లో లాంచ్ అయినా ఈ వాహనం కాలక్రమేణా అనేక అప్‌గ్రేడ్‌లు, కొత్త ఎడిషన్‌లు, ఫేస్‌లిఫ్ట్‌లతో మార్కెట్లోకి వస్తోంది. ఇది ప్రస్తుతం పెట్రోల్, డీజిల్, సిఎన్‌జి, ఎలక్ట్రిక్ వెహికల్ ఆప్షన్‌లలో అందుబాటులో ఉంది. ప్రత్యేకంగా ×జజు వేరియంట్‌లో ఈ టాటా కాంపాక్ట్ ఎస్‌యూవీలోని 1.2-లీటర్ టర్బోచార్జ్ పెట్రోల్ ఇంజన్ 118 ఎప్ట్రజూ, 170 చీఎ శక్తిని ఉత్పత్తి చేస్తుంది. ఇది బహుళ ట్రాన్స్‌మిషన్ ఆప్షన్‌లలో అందుబాటులో ఉంది. వీటిలో 5-స్పీడ్ మాన్యువల్, 6-స్పీడ్ మాన్యువల్, 6-స్పీడ్ ఏఎమ్‌టి, 7-స్పీడ్ డ్యూయల్-క్లచ్ ట్రాన్స్‌మిషన్ (డిసిటి) ఉన్నాయి. కాగా, దీని బేస్ వేరియంట్ ధర రూ.7.37 లక్షలు నుండి ప్రారంభమవుతుంది.

మారుతి సుజుకి బ్రెజ్జా ధర బేస్ వేరియంట్ ధర రూ.8.26 లక్షల నుండి ప్రారంభమవుతుంది. ఇది 1.5-లీటర్ నాచురల్లీ ఆస్పిరేటెడ్ (చీూ) పెట్రోల్ ఇంజన్‌తో పనిచేస్తుంది. ఇది 102 ఎప్ట్రజూ, 136.8 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది.

దీనిని ఐదు-స్పీడ్ మాన్యువల్ లేదా ఆరు-స్పీడ్ టార్క్ కన్వర్టర్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌తో జత చేయవచ్చు. హ్యుండాయ్ క్రెటా హ్యుండాయ్ క్రెటా రూ.15 లక్షల లోపు ధర కలిగిన అత్యంత ప్రజాదరణ పొందిన కార్లలో ఒకటి. హ్యుందాయ్ ఈ ఎస్‌యూవీని ఇంటర్నల్ కంబషన్ ఇంజన్, ఆల్-ఎలక్ట్రిక్ వేరియంట్‌లలో అందిస్తుంది. క్రెటా ఐసిఇ మూడు ఇంజన్ ఆప్షన్లలో లభిస్తుంది. 1.5-లీటర్ నాచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజన్ (113 బిహెచ్‌పి, 144 ఎన్‌ఎమ్), 1.5-లీటర్ టర్బో-పెట్రోల్ యూనిట్ (158 బిహెచ్‌పి, 253 ఎన్‌ఎమ్) 1.5-లీటర్ డీజిల్ ఇంజన్ (114 బిహెచ్‌పి, 250 ఎన్‌ఎమ్). దీని ధర రూ.10.79 లక్షలు.

## కాగ్నిజెంట్‌లో 15,000 ఉద్యోగాల కోత




అమెరికాకు చెందిన దిగ్గజ ఐటి సంస్థ కాగ్నిజెంట్ ప్రపంచ వ్యాప్తంగా 15,000 మంది ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమైంది. దీనిలో అత్యధిక ప్రభావం భారతదేశంపైనే ఉండనుంది, ఎందుకంటే కంపెనీకున్న 3,57,000 మంది సిబ్బందిలో 2,50,000 మంది ఇక్కడే పనిచేస్తున్నారు. ఈ తొలగింపుల కోసం కంపెనీ 320 మిలియన్ డాలర్ల పరిహారాన్ని కేటాయించింది.

'ప్రాజెక్ట్ లీప్' పేరుతో చేపట్టిన పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఒక్కో ఉద్యోగికి ఆరు నెలల జీతాన్ని పరిహారంగా అందించే అవకాశం ఉంది. ఈ ఏడాది టెక్ రంగంలో ఇది అతిపెద్ద ఉద్యోగ కోతగా నిలవనుంది.

## పదేండ్లలో గ్లోబల్ సిటీగా హైదరాబాద్ ‘నాస్కామ్ జీసీసీ సమ్మిట్-2026’లో ఐటీ మంత్రి శ్రీధర్ బాబు




హైదరాబాద్ : అంతర్జాతీయ పెట్టుబడులను భారీగా ఆకర్షించేలా, వచ్చే పదేండ్లలో హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. గురువారం ముంబైలో నిర్వహించిన ‘నాసావ్ జీసీసీ సమ్మిట్ 2026’లో ‘బియాండ్ పాలసీ-డిజైన్డ్ టు విన్ ది గ్లోబల్ జీసీసీ రేస్’ అనే అంశంపై ఆయన ప్రసంగించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలనే సంకల్పంతో ‘తెలంగాణ రైజింగ్ విజన్-2047’కు శ్రీకారం చుట్టామని వివరించారు. ప్రపంచంలోని అనేక నగరాలు అస్తవ్యస్త పట్టణీకరణ వల్ల ‘అర్బన్ కొలాప్స్’ కోరల్లో చికుకున్నాయని, అలాంటి చారిత్రక తప్పిదాన్ని హైదరాబాద్ విషయంలో తాము చేయాలనుకోవడం లేదన్నారు.అందుకే? భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా, దాన్ని నిర్మించే బాధ్యతను తీసుకున్నామన్నారు. ఆ దిశగానే భారత్ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, మెట్రో విస్తరణ, కొత్త విమానాశ్రయాల అభివృద్ధి, ఆర్ఆర్ఆర్, మూసీ ప్రక్షాళన, యంగ్ ఇండియా సిల్స్ యూనివర్సిటీ, ఐకం ఇన్నోవేషన్ హబ్ తదితర కీలక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. కేవలం టెక్ కంపెనీలే కాకుండా? బ్యాంకింగ్, లైఫ్ సైన్సెస్, సెమీ కండక్టర్లు, రక్షణ, ఎఫ్ఎంసీజీ, స్పేస్ టెక్, ఆతిథ్య తదితర బహుళ రంగాలకు చెందిన దిగ్గజ సంస్థలు జీసీసీల ఏర్పాటుకు హైదరాబాద్‌ను తమ మొదటి ప్రాధాన్యంగా ఎంచుకుంటున్నాయని చెప్పారు. గతేడాది 70కి పైగా జీసీసీలు ప్రారంభమయ్యాయని, దేశంలో ఇదే అత్యధికమని వివరించారు. ఈ ఏడాది కొత్తగా 100 జీసీసీలను ప్రారంభించి.. వాటిల్లో కొత్తగా లక్ష మందికి ఉపాధి కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన వివరించారు

## లక్ష లోపే 180 కిమీ రేంజ్ ఇచ్చే ఎలక్ట్రిక్ బైక్ విడుదల!




ఇండియాలో ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ వేగంగా పెరుగుతోంది. అనేక కంపెనీ తయారీదారులు ఇప్పుడు ద్విచక్ర వాహన విభాగంలో కొత్త బైక్‌లు విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఓబెన్ ఎలక్ట్రిక్ తన కొత్త బైక్ ఓబెన్ రోర్ ఎవోను మార్కెట్లో పరిచయం చేసింది. ఇది స్టైల్, పవర్, ఎకానమీల అద్భుతమైన కలయిక. ఈ బైక్ ప్రారంభ ధర రూ. 124,999గా నిర్ణయించారు. అయితే, మొదటి 10,000 మంది కస్టమర్లకు ఈ ఎలక్ట్రిక్ బైక్ ను కేవలం రూ. 99,999 కే అందించనున్నారు. ఇది దీనిని మరింత ఆకర్షణీయంగా చేస్తుంది.

ఓబెన్ రోర్ ఎవో డిజైన్ ఆకట్టుకుంటుంది. ఇది స్పోర్టీ లుక్ లో కనిపిస్తోంది. ఈ బైక్ ముందు భాగంలో ప్రొజెక్టర్ ూజుఱ హెడ్‌లైట్, ఱ=ాలు ఉన్నాయి. ఇవి రాత్రిపూట

ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయి. బైక్ ట్యాంక్ దృఢమైన, స్టైలిష్ రూపాన్ని కలిగి ఉంది. ఇది రోడ్డుపై దాని ఉనికిని మరింత పెంచుతుంది. బ్యాటరీని చల్లగా ఉంచడానికి కంపెనీ ప్రత్యేక ఎయిర్ ఛానెల్‌లతో కూడిన బెల్లీ పాన్‌ను అందించింది. ఇది దూర ప్రయాణాలలో కూడా పనితీరును నిర్ధారిస్తుంది.

ఈ బైక్‌లో మధ్యలో అమర్చిన మోటార్ ఉంది. ఇది కొత్త టెక్నాలజీపై ఆధారపడి ఉంటుంది. ఈ మోటార్ ఎక్కువ శక్తిని అందిస్తుంది. ఈ బైక్ 9 నెఔ గరిష్ట శక్తిని అందిస్తుంది. కేవలం 3 సెకన్లలో 0 నుండి 40 నెఎజూప్త్ర వేగాన్ని అందుకుంటుంది. ఇందులో 3.4 నెఔప్త్ర బ్యాటరీ అమర్చబడింది. ఇది ఒకే ఛార్జ్‌పై 180 కిలోమీటర్ల వరకు నడుస్తుంది. ఇదే సమయంలో సాధారణ వాడకంలో సుమారు 150 కిలోమీటర్ల రేంజ్‌ను అందిస్తుంది. ముఖ్యంగా, కంపెనీ 8 సంవత్సరాల బ్యాటరీ వారంటీని కూడా అందిస్తుంది.

ఓబెన్ రోర్ ఎవో ఒక ప్రత్యేక ప్లాట్‌ఫామ్‌పై నిర్మించబడింది. ఇది మెరుగైన బ్యాలెన్స్‌ను అందిస్తుంది. దీని సీటు పొడవుగా, సౌకర్యవంతంగా ఉంటుంది. ఎక్కువ దూర ప్రయాణాలలో అలసట రాకుండా ఉంటుంది. సౌకర్యవంతంగా ప్రయాణించడానికి సీటు ఎత్తును సర్దుబాటు చేసుకోవచ్చు. ముందు వైపు టెలిస్కోపిక్ ఫోర్కులు, వెనుక వైపు సర్దుబాటు చేయగల షాక్ ద్వారా సస్పెన్షన్ అందించారు. రెండు చక్రాలపై డిస్క్ బ్రేకుల ద్వారా బ్రేకింగ్ నిర్వహించబడుతుంది. ఇది మెరుగైన భద్రతను నిర్ధారిస్తుంది. ఈ బైక్ చూడటానికి శక్తిలో మాత్రమే కాకుండా, టెక్నాలజీలో కూడా అగ్రగామిగా ఉంది. ఇందులో నావిగేషన్, కాల్ అలర్ట్‌లు, మెసేజ్‌లు, మ్యూజిక్ కంట్రోల్స్ వంటి ఫీచర్లతో కూడిన పెద్ద 8-అంగుళాల కలర్ డిస్‌ప్లే ఉంది. ఈ బైక్‌లో విభిన్న రైడింగ్ మోడ్‌లు కూడా ఉన్నాయి, ఇవి అవసరాలకు తగినట్లుగా పనితీరును అనుకూలీకరించడానికి అనుమతిస్తాయి. ఇది స్టోరేజ్ స్పేస్, ఖూదీ ఛార్జింగ్‌ను కూడా అందిస్తుంది.

## రూ. 997 రీఛార్జ్‌తో 150 రోజుల వ్యాలిడిటీ!

ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ బిఎస్ఎన్ఎల్ తన వినియోగదారుల కోసం క్రమం తప్పకుండా కొత్త ప్రీపెయిడ్ ప్లాన్‌లను ప్రవేశపెడుతూ ఉంటుంది.

ఇటీవల ఈ సంస్థ మరో ఆకట్టుకునే ప్లాన్‌ను ప్రకటించింది. ఇది తక్కువ ధరకే ఎక్కువ రోజుల వ్యాలిడిటీతో వస్తుంది. ఈ రీఛార్జ్ ప్లాన్ ధర రూ.997. ఇది వ్యాలిడిటీతో పాటు రోజువారీ డేటా, కాలింగ్ ప్రయోజనాలను అందిస్తుంది. తరచుగా రీఛార్జ్ చేసే ఇబ్బందిని నివారించాలనుకునే కస్టమర్లకు ఈ ప్లాన్ ప్రత్యేకంగా అనుకూలంగా ఉంటుంది. ఈ ప్లాన్ అందించే ప్రయోజనాలను ఇప్పుడు చూద్దాం.

బిఎస్ఎన్ఎల్ నుండి వచ్చిన ఈ ఆకట్టుకునే ప్లాన్ అతిపెద్ద ప్రత్యేకత దాని 150 రోజుల సుదీర్ఘ వ్యాలిడిటీ. అంటే, ఒకసారి రీఛార్జ్ చేస్తే, సుమారు 5 నెలల వరకు వ్యాలిడిటీని అందిస్తుంది. అంతేకాకుండా, ఈ ప్లాన్ ప్రతిరోజూ 2+దీ హై-స్పీడ్ డేటాను అందిస్తుంది. ఇంటర్నెట్‌ను ఎక్కువగా ఉపయోగించే కస్టమర్లకు కూడా ఇది ఒక అద్భుతమైన ప్లాన్ కావచ్చు.

అదనంగా, ఈ ప్లాన్ అపరిమిత వాయిస్ కాలింగ్‌ను అందిస్తుంది. ఈ ప్లాన్ రోజుకు 100 ూమీలను కూడా అందిస్తుంది. ఇది ఒక ఆల్-ఇన్-వన్ ప్యాకేజీగా నిలుస్తుంది.తక్కువ ధరకే ఎక్కువ ప్రయోజనాలను కోరుకుంటూ తరచుగా రీఛార్జ్‌లు చేయడాన్ని నివారించాలనుకునే కస్టమర్ల కోసం బిఎస్ఎన్ఎల్ ఈ ప్లాన్‌ను ప్రత్యేకంగా రూపొందించింది. ఈ ప్లాన్ గురించిన సమాచారాన్ని కంపెనీ తన అధికారిక సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ అయిన శ ద్వారా పంచుకుంది. ఈ ప్లాన్ గురించి సమాచారాన్ని పంచుకుంటూ, ఇది సరళమైనదని, దీర్ఘకాలికమైనదని, డబ్బుకు తగిన విలువను అందిస్తుందని కంపెనీ పేర్కొంది.



# సిటీ చుట్టూ రేడియల్ రింగ్



హైదరాబాద్, : హైదరాబాద్ తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు జలమండలి 8 వేల కోట్ల రూపాయలతో భారీ ప్రాజెక్టును సిద్ధం చేస్తోంది. నగరం చుట్టూ సుమారు 140 కిలోమీటర్ల మేర 'రేడియల్ రింగ్ మెయిన్' పేరుతో ప్రధాన పైపులైన్ వ్యవస్థను నిర్మించనున్నారు. కృష్ణా, గోదావరి, మంజీరా వంటి అన్ని నీటి వనరులను ఈ రింగ్ మెయిన్‌తో అనుసంధానం చేస్తారు. దీనివల్ల ఏదైనా ఒక ప్రాంతంలో పైపులైన్ పాడైతే.. మరో మార్గం ద్వారా నీటిని మళ్లించి సరఫరాకు అంతరాయం లేకుండా చేయవచ్చు. నగరమంతటా 24 గంటల పాటు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం. హైదరాబాద్ మహానగరం శరవేగంగా విస్తరిస్తోంది. పెరిగిన జనాభాకు తగ్గట్టుగా.. నగరంలోని ఏ ఒక్క ప్రాంతంలోనూ నీటి కరువు లేకుండా చూడాలని జలమండలి నడుం బిగించింది. దీని కోసం సుమారు 8 వేల కోట్ల రూపాయల భారీ బడ్జెట్‌తో ఒక ప్రత్యేకమైన తాగునీటి ప్రాజెక్టును సిద్ధం చేస్తోంది. నగరానికి నలుదిశల నుండి వచ్చే నీటి వనరులను ఒకదానితో ఒకటి కలిపేలా ఒక భారీ నెట్‌వర్క్‌ను నిర్మించడమే ఈ ప్లాన్ ముఖ్య ఉద్దేశం. సాధారణంగా నగరానికి ఒక్కో వైపు నుండి ఒక్కో నది లేదా రిజర్వాయర్ నీరు వస్తుంది. అయితే.. ఏదైనా ఒక పైపులైన్ పాడైతే ఆ ప్రాంతానికి నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోతుంది. ఇలాంటి సమస్య రాకుండా ఉండటానికి, నగరం చుట్టూ సుమారు 140 కిలోమీటర్ల మేర ఒక పెద్ద రింగు లాంటి ప్రధాన పైపులైన్‌ను ఏర్పాటు చేస్తారు. దీనినే 'రేడియల్ రింగ్ మెయిన్' అని పిలుస్తారు. దీనికి అదనంగా మరో 96 కిలోమీటర్ల మేర చిన్న పైపులైన్ల ద్వారా నగరంలోని వివిధ వాటర్ ట్యాంకులకు కనెక్షన్ ఇస్తారు. ప్రస్తుతం హైదరాబాద్‌కు కృష్ణా, గోదావరి నదులతో పాటు సింగూరు, మంజీరా.. జంట జలాశయాలైన ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నుంచి తాగునీరు అందుతోంది. ఈ కొత్త ప్రాజెక్టు వల్ల ఈ నీటి వనరులన్నీ ఒకే వ్యవస్థతో అనుసంధానం అవుతాయి. ఉదాహరణకు మంజీరా పైపులైన్‌కు రిపేర్లు వస్తే.. వెంటనే అదే రింగ్ మెయిన్ ద్వారా గోదావరి లేదా కృష్ణా జలాలను ఆ ప్రాంతానికి మళ్లించవచ్చు. నగరం చివరన ఉన్న ప్రాంతాలకు కూడా సమానమైన నీరు అందుతుహైదరాబాద్ ప్రజలకు రోజులో ఎప్పుడైనా నీరు వచ్చేలా (24/7 నీటి సరఫరా) చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఈ లక్ష్యాన్ని చేరుకోవాలంటే రింగ్ మెయిన్ వ్యవస్థ ఎంతో అవసరం. రాబోయే రెండేళ్లలో గోదావరి రెండు, మూడు దశల పనులు కూడా పూర్తవుతాయి. ఆ నీటిని కూడా ఈ రింగ్ మెయిన్‌కు కలిపితే.. భవిష్యత్తులో నీటి ఎద్దడి అనే మాట వినిపించదు. పాత పైపులైన్లు తరచూ పగిలిపోవడం వల్ల నీరు వృథా కావడమే కాకుండా... మరమ్మతులు చేసే వరకు ప్రజలు అల్లాడిపోతున్నారు. ఔటర్ రింగ్ రోడ్డు వెంబడి ఈ కొత్త పైపులైన్లు వేయడం వల్ల నిర్వహణ కూడా సులభం అవుతుంది. ఈ భారీ ప్రాజెక్టు పూర్తయితే హైదరాబాద్ తాగునీటి అవసరాలకు రాబోయే 50 ఏళ్ల వరకు ఎటువంటి ఇబ్బంది ఉండదని అధికారులు చెబుతున్నారు.

# హైదరాబాద్‌లో 'ట్రౌట్' చేపల సాగు కేంద్రం

రంగారెడ్డి,: హైదరాబాద్ శివారులో రెయిన్‌బో ట్రౌట్ చేపల పెంపకానికి సరికొత్త అధ్యాయం మొదలైంది. దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటి భారీ స్థాయి రీసర్క్యులేటింగ్ ఆక్వాకల్చర్ సిస్టమ్ ఆధారిత ఫారమ్‌ను కేంద్ర మంత్రి ప్రారంభిస్తున్నారు. అత్యాధునిక సాంకేతికతతో వేడి వాతావరణంలోనూ శీతల నీటి చేపల పెంపకాన్ని ఇది సాధ్యం చేస్తుంది. గ్రామీణ యువతకు శిక్షణతో పాటు ఉపాధి అవకా శాలు మెరుగుపడతాయి. మత్స్య పరిశ్రమలో సరికొత్త అధ్యాయానికి హైదరాబాద్ వేదికవుతోంది. సాధారణంగా హిమాలయాలు, శీతల పర్వత ప్రాంతాలకే పరిమితమైన 'రెయిన్‌బో ట్రౌట్' చేపలను.. ఇప్పుడు దక్షిణ భారతదేశపు ఉష్ణమండల వాతావరణంలో పెంచబోతున్నారు. దేశంలోనే మొట్టమొదటి భారీ స్థాయి రీసర్క్యులేటింగ్ ఆక్వాకల్చర్ సిస్టమ్ ఆధారిత రెయిన్‌బో ట్రౌట్ ఫారమ్‌ను కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ రేపు (జనవరి 5) ప్రారంభించనున్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలో స్మార్ట్ గ్రీన్ ఆక్వాకల్చర్ లిమిటెడ్ ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఇప్పటివరకు చేపల సాగు అనేది ఆయా ప్రాంతాల వాతావరణంపై ఆధారపడి ఉండేది. కానీ ఈ ప్రాజెక్ట్ ఆ అంచనాలను తలకిందులు చేసింది.

అత్యాధునిక ప్రెసిషన్ ఇంజనీరింగ్ , నీటిని నిరంతరం శుద్ధి చేసే వాటర్ రీసర్క్యులేషన్ సాంకేతికతతో హైదరాబాద్ వంటి వేడి వాతావరణంలో కూడా ఏడాది పొడవునా శీతల నీటి చేపలను పెంచవచ్చని ఈ సంస్థ నిరూపించింది. వాతావరణం కంటే సాంకేతికతే సాగుకు ప్రాధాన్యతనిస్తుందని ఈ కేంద్రం చాటిచెప్పనుందికేవలం ఉత్పత్తి కేంద్రంగానే కాకుండా పరిశోధనా సంస్థగా కూడా పనిచేయనుంది. గ్రామీణ యువతకు, విద్యార్థులకు ఆటోమేషన్, బయోసెక్యూరిటీ, ఆధునిక ఆక్వాకల్చర్ పద్ధతులపై ఇక్కడ ప్రత్యక్ష శిక్షణ ఇస్తారు. తద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడటమే కాకుండా, నూతన పారిశ్రామికవేత్తలు తయారయ్యే

అవకాశం ఉంది. మత్స్య రంగాన్ని బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం 2015 నుండి ఇప్పటివరకు సుమారు రూ. 38,572 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపింది. ముఖ్యంగా కోల్డ్ వాటర్ ఫిషరీస్‌కు అంతర్జాతీయ మార్కెట్‌లో విపరీతమైన డిమాండ్ ఉంది. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్ వంటి రాష్ట్రాలకే పరిమితమైన ఈ సాగును ఇప్పుడు దేశవ్యాప్తంగా విస్తరిస్తున్నారు. ప్రస్తుతం ఏటా 14 లక్షల ట్రౌట్ విత్తనాల ఉత్పత్తి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది. మత్స్య రంగాన్ని కేవలం జీవనోపాధిగానే కాకుండా, ఒక సాంకేతిక ఆధారిత ఎగుమతి రంగంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం. ఉత్తరాఖండ్ ప్రభు త్వం ఇప్పటికే ఐటీబీపీతో ఒప్పందం చేసుకుని సరిహద్దు గ్రామాల్లో ఈ చేపల సరఫరాను ప్రోత్సహిస్తోంది. అదేవిధంగా జమ్మూ కాశ్మీర్, లడఖ్ ప్రాంతాల్లో ఫిషరీస్ క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నారు. హైదరా బాద్‌లో ప్రారంభం కానున్న ఈ సరికొత్త సాగు కేంద్రం, భవిష్యత్తులో దేశీయంగా చేపల వినియోగాన్ని పెంచడమే కాకుండా విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించడంలో కీలక పాత్ర పోషించనుంది.

# మళ్లీ రేసులోకి ధర్మాన



శ్రీకాకుళం, : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యంత సీనియర్ రాజకీయ నాయకుల్లో ఒకరిగా ధర్మాన ప్రసాదరావు కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆయన రాజకీయ జీవితం దశాబ్దాల పాటు సాగింది. కాంగ్రెస్ పార్టీ లో దీర్ఘకాలం పనిచేసిన ఆయన, దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రోత్సాహంతో మరింత బలమైన నాయకుడిగా ఎదిగారు. 1989లో తొలిసారి శాసనసభలో అడుగుపెట్టిన ధర్మాన, అదే సమయంలో మంత్రి పదవిని కూడా దక్కించుకున్నారు. అప్పటి నుంచి కాంగ్రెస్‌లోనే కొనసాగుతూ 2014 వరకు కీలక బాధ్యతలు నిర్వహించారు. రాష్ట్ర విభజన తరువాత రాజకీయ పరిస్థితులు మారాయి. అనుకోని పరిణామాల మధ్య వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు ధర్మాన ప్రసాదరావు. కాంగ్రెస్‌లో ఉన్న సమయంలో జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని వ్యతిరేకించినా, తర్వాత అదే నేత ఆధ్వర్యంలో పని చేయాల్సి వచ్చింది. పార్టీ మారిన తర్వాత కూడా ఆయన రాజకీయ అనుభవం కారణంగా వైసీపీలో ప్రాధాన్యం దక్కింది. అయితే ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఓటమి తర్వాత ఆయన పార్టీ నుంచి బయటకు వస్తారన్న ప్రచారం సాగింది. దానికి అనుగుణంగా దాదాపు ఏడాది పాటు ఆయన రాజకీయంగా మౌనంగా ఉండిపోయారు. పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. ఇటీవల మాత్రం ధర్మాన మళ్లీ యాక్టివ్‌గా మారారు. ఈ మార్పు వెనుక కుమారుడి రాజకీయ భవిష్యత్తే ప్రధాన కారణమని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఆయన కుమారుడు రామ్ మనోహర్ నాయుడు కు సరైన రాజకీయ అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ధర్మాన మళ్లీ రంగంలోకి దిగినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో జగన్మోహన్ రెడ్డి, ధర్మాన ప్రసాదరావుకు కీలక బాధ్యతలు అప్పగించేందుకు సిద్ధమవుతున్నారన్న వార్తలు చర్చనీయాంశంగా మారాయి. ఈ పరిణామాల మధ్య ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ( చేసిన వ్యాఖ్యలు రాజకీయ వేడిని పెంచాయి. ఆయన ధర్మాన సోదరులపై తీవ్ర ఆరోపణలు చేస్తూ, పార్టీని నాశనం చేస్తున్నారంటూ బహిరంగంగా విమర్శించారు. తన పరాజయాల వెనుక కొన్ని రాజకీయ కుటుంబాల పాత్ర ఉందని కూడా పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డికి ఫిర్యాదు చేస్తూ, ధర్మాన కుటుంబాన్ని నమ్మవద్దని కోరిన సందర్భాలు ఉన్నాయి. అయితే ఈ వ్యాఖ్యల అనంతరం దువ్వాడ శ్రీనివాస్ పార్టీ నుంచి సస్పెండ్ కావడం గమనార్హం. ఇప్పుడు అదే సమయంలో ధర్మాన ప్రసాదరావుకు మరింత ప్రాధాన్యం పెరగడం రాజకీయం గా ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లా లో ధర్మాన కుటుంబానికి ఉన్న పట్టు దృష్ట్యా, జగన్ వారి సేవలను వినియోగించుకోవాలని భావిస్తున్నారని సమాచారం.

# బస్సు డ్రైవర్... దేశాధ్యక్షుడు ఎలా అయ్యారు..

న్యూఢిల్లీ: వెనిజుల అధ్యక్షుడిని అమెరికా అరెస్ట్ చేసింది. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. అదే కాదు, మదురో ను అరెస్ట్ చేసిన ఫోటోలను ఆయన సోషల్ మీడియాలో పంచుకున్నారు. అమెరికా సైన్యం విజయవంతమైన పని చేస్తుందని అందులో రాసుకొచ్చారు. మదురో ను అరెస్టు చేసి జైలుకు తీసుకెళ్తున్న ఫోటోలు ట్రంప్ పోస్ట్ చేయడంతో సోషల్ మీడియాలో విస్తృతమైన చర్చకు దారితీస్తోంది. మదురో అరెస్ట్ తర్వాత వెనిజులా ప్రాంతంలో ఒక్కసారిగా పరిణామాలు మారిపోయాయి. ఈ క్రమంలో ఆ ప్రాంతంలో అమెరికా ఏం చేస్తుంది? తనకు నచ్చిన వ్యక్తులతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయిస్తుందా? ఉన్న ప్రభుత్వాన్ని తన చెప్పు చేతల్లో పెట్టుకొని.. తోలుబొమ్మ లాగా ఆడిస్తుందా.. ఈ ప్రశ్నలకు మరి కొద్ది రోజుల్లోనే సమాధానాలు లభిస్తాయి. మదురో ను అరెస్ట్ చేసిన తర్వాత అమెరికా సంబరాలు చేసుకుంటున్నది. వాస్తవానికి మదురో ఓవర్ నైట్ లో వెనిజులా దేశానికి అధ్యక్షుడు కాలేదు. అతడు చిన్న స్థాయి నుంచి తన జీవితాన్ని మొదలుపెట్టాడు. ఒక బస్సు డ్రైవర్ గా జీవితాన్ని ప్రారంభించాడు. ఆ తర్వాత రాజకీయాలలోకి వచ్చాడు. క్రమ క్రమంగా ఎదిగాడు. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన ఆయన.. వెనిజులా అధిపతి హ్యూగో చావేజ్ కు ప్రధాన అనుచరుడిగా మారిపోయారు. ఆ తర్వాత రాజకీయాలలో ఎదిగారు. చావెజ్ కన్నుమూసిన తర్వాత 2013లో వెనిజులా దేశానికి అధ్యక్షుడయ్యారు. అయితే ఆ దేశాన్ని ఆర్థిక సంక్షోభం చుట్టుముట్టింది. ఇదే క్రమంలో మదురో మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడ్డారని ఆరోపణలు వచ్చాయి. అమెరికాకు అక్రమంగా మాదక ద్రవ్యాలను సరఫరా చేస్తున్నారని విమర్శలు వినిపించాయి. చివరికి అమెరికా మాదక ద్రవ్యాలను సాకుగా చూపించి.. వెనిజులా మీద దాడి చేసింది. మదురో ను అరెస్ట్ చేసింది. మదురో మొదటి నుంచి కూడా స్వయం ప్రతిపత్తి కల నాయకుడు. అనేక సందర్భాలలో అమెరికా ఆధిపత్యాన్ని ప్రశ్నించాడు. ఇది సహజంగానే అమెరికాకు కడుపు మంటగా మారిపోయింది. దీంతో సమయం కోసం ఎదురుచూసిన ఆ దేశం. మదురో కు చెక్ పెట్టింది. అనేక విషయాలలో ఆయనకు అడ్డు తగిలింది. చివరికి దేశం మీద దాడి చేసి.. సైన్యాన్ని మోహరించి.. అరెస్టు చేయించింది. మదురో ను అరెస్ట్ చేసిన తర్వాత.. అతడిని అమెరికా తన అదుపులో ఉంచుకుంటుంది. ఎన్నో రకాలుగా ఇబ్బంది పెట్టిన తర్వాతనే బయటికి విడుదల చేస్తుందని అంతర్జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఒకవేళ విడుదల చేసినా.. సొంత దేశంలో అతడిని అనేక రకాలుగా ఇబ్బంది పెట్టి.. కాలగర్భంలో కలిపేలా చేస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు.

# ప్రజాసేవే పరమార్ధమైన మహా దాత..!



చింతలపాటి సీతా రామచంద్ర వరప్రసాద మూర్తిరాజు ప్రముఖ గాంధేయవాది. స్వాతంత్ర్య సమరయోధులు. వందలాది ఎకరాలు దానం చేసిన దాత...సర్వోదయ ఉద్యమానికి చేయూత...ఆరు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నిక...ఆక్వా పరిశ్రమకు ఆద్యుడు.. విద్యాదాత, అభినవ భోజుడు, గాంధేయవాది, సర్వోదయ నాయకుడు. పశ్చిమ గోదావరి జిల్లా రాజకీయ ప్రముఖుడు. ఆయన కొల్లేరు రాజుగా గుర్తింపు పొందారు. చిన్ననాటనే రాజకీయాల్లో ప్రవేశించి ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నిక య్యారు. 1952 నుంచి 1982 వరకు తాడేపల్లిగూడెం, ఉంగుటూరు, పెంటపాడు నియో జకవర్గాల నుంచి పోటీ చేసి గెలుపొందారు. పీవీ నరసింహారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మార్కెటింగు, గిడ్డంగులు, దేవాదాయ శాఖ మంత్రిగా పని చేశారు. ప్రోటెం స్పీకరుగా కూడా పనిచేశారు. మూర్తిరాజు తణుకు తాలూకా సత్యవాడలో 1919వ సంవత్సరం డిసెంబరు 16వ తేదీన . బాపిరాజు, సూరాయమ్మ దంపతులకు జన్మిం చారు. మగపిల్లలు పుట్టలేదని శ్రీరాముడిని వేడుకుంటూ భద్రా చలం శ్రీరాముని దర్శించారు.. భక్తి ప్రపత్తుల ఫలితంగా పుట్టినందున ఈయనకు సీతారామచంద్ర వర ప్రసాద మూర్తిరాజు అని నామ కరణం చేశారు. మూర్తిరాజుగారి బాల్యం కొంతమేర సత్యవాడలోనే గడిచింది. తరువాత నారాయణ పురంలో ఉండేవారు. ఇంటికి సమీపంలో గోదావరి ఏలూరు కాలువ పక్కనే పాకలు వేయించి, వాటిలో వివేకా నంద మాధ్యమిక పాఠశాలను బాపిరాజు తమ స్వంత యాజమాన్యంలో నిర్వహించేవారు. మూర్తిరాజు ఆ పాఠశాలలోనే మాధ్యమిక విద్య పూర్తిచేసారు. ఎనిమిదవ తరగతి వరకు అక్కడే చదివారు. మిడిల్ స్కూల్లో పిల్లలు ఎవరూ చేరలేదు. ఊరూరు తిరిగి,పాఠశాలను నిలబెట్టడానికి బాపిరాజు చాలా శ్రమించారు. ప్రభుత్వ అనుమతిని కూడా తెప్పించారు. అందునిమిత్తం 40ఎకరాల భూమిని హామీ ఇవ్వ వలసి వచ్చింది. స్కూల్ లో లక్ష్మీపతి ప్రధానోపాధ్యాయులుగా, నరసింహాచార్యుల మంచి టీచర్లుగా ఉండేవారు. పాఠాలతోపాటు అనేక విషయాలు చెప్పేవారు. గాంధీ గురించి, ఆయన సిద్ధంతాల గురించి హృదయానికి హత్తుకునేలా చెప్పేవారు. వాస్తవానికి వారివల్ల దేశభక్తి అంటే ఏమిటో, ప్రజాసేవ అంటే ఏమిటో మూర్తిరాజుకి తెలిసింది. మూర్తిరాజు తన జీవితమంతా ప్రజాసేవకే అంకితం చేశారు. చిన్నతనంలోనే మహాత్మాగాంధీ ప్రభావం ఆయనపై పడి, చివరి వరకు నిజమైన గాంధేయవాదిగానే ఉన్నారు. మహాత్మాగాంధీ దేశ పర్యటనలో భాగంగా 1929లో జిల్లాకు వచ్చినప్పుడు చేబ్రోలు రైల్వేస్టేషనులో ఆయనను చూశారు. అప్పటి నుంచి గాంధీ మార్గంలోనే నడిచారు. గాంధేయ వాదిగా ముద్ర వేసుకొని సత్యం, అహింస, స్వదేశీ విధానాలను తాను ఆచరించడమే కాకుండా జిల్లా వ్యాప్తంగా వాటికి విశేష ప్రచారం కల్పించారు. మాంసా హారానికి దూరంగా ఉన్నారు. చిన్నతనం నుంచే ఖద్దరు వస్త్రాలను ధరించడం మొదలు పెట్టారు.

అనేక మంది రాజకీయనాయకుల సభలకు హాజరయ్యేవారు. బాబూ రాజేంద్రప్రసాద్, జయప్రకాశ్ నారాయణ తణుకు వచ్చినపుడు, టౌన్ హాల్ లో బహిరంగ సభలు జరిగాయి. వారి ఉపన్యాసాలు మూర్తిరాజుని ఎంతగానో ఆకట్టుకోగా స్నేగితులలో కలిసి విద్యార్థి కాంగ్రెస్ ను ఏర్పాటు చేసారు. ఆయనను అధ్యక్షుడుగా ఉండమన్నారు. కార్యదర్శికి బాధ్యత ఎక్కువ కాబట్టి కార్యదర్శి పదవిని ఎంచుకున్నారు. ముళ్ళపూడి హరిశ్చంద్రప్రసాద్ ను అధ్యక్షుడుగా చేశారు. విద్యార్థి కాంగ్రెస్ లోని వారంతా ఒకే తరగతిలోని విద్యార్థులు.

కొవ్వలి గోపాలరావు, పుసులూరి కోదండ రామయ్య (ప్లీడరు), పొతాప్రగడ శ్రీరామారావు (ప్లీడదు), ముదిగంటి జగ్గన్నా శాస్త్రి మొదలైన నాయకులు తణుకు లోని కోమల విలాస్ దగ్గర గాంధీ బొమ్మ వద్ద సభలు జరిపేవారు. మూర్తిరాజు,

స్నేహితులు కలసి సమావేశాలు ఏర్పాట్లు చేసేవారు. మూర్తిరాజు తణుకులో 1934 నుండి 1939 వరకు విద్యాభ్యాసం చేసారు. 1939 మార్చి నెలలో స్కూలు ఫైనల్ పరీక్ష జరగగా, అందులో ఫెయిలయ్యారు. దానితో చదువు మాని స్వగ్రామానికి తిరిగివెళ్ళారు. ఆతర్వాత చదువు కొనసాగిం చడానికి ప్రయత్నించలేదు.

తన పక్క గ్రామమైన పెదనింద్ర కొలనులో పార్లమెంటు నమూనాలో గాంధీభవనం నిర్మించి ప్రజల స్మృతి పథం నుంచి మహాత్ముని చెరిగిపోకుండా చేశారు. సర్వోదయ ఉద్యమానికి ఊపిరులూదారు. 1955లో వినోభాబావే భూదానో ద్యమంలో భాగంగా జిల్లాకు వచ్చినప్పుడు 100ఎకరాల భూమిని దానం చేశారు. .1961లో ఉంగుటూరు మండలం నాచు గుంటలో అఖిల భారత సర్వోదయ సమ్మేళనం నిర్వహించారు. విద్యా రంగంపై తిరుగులేని ముద్ర: విద్యా రంగంలో మూర్తిరాజు తనదైన ముద్ర వేశారు. భీమవరం, ఏలూరు నగరాలకే పరిమితమైన విద్యను గ్రామీణ ప్రాంతాలకు తీసుకొచ్చిన ఘనత ఆయనదే. తాను ఎస్ఎస్ ఎల్‌సీ వరకు చదివినా చదువు విలువ గుర్తించి ప్రతి ఒక్కరూ విద్యావంతులను చేయాలనే తపన పడేవారు.

# అక్రమార్జనపై ఉద్యోగుల మక్కువ



హైదరాబాద్, : ప్రభుత్వ శాఖల్లో అవినీతి వేళ్లానుకుంది. రెవెన్యూశాఖలో పాసుపుస్తకాలు మొదలుకొని ఇతర అన్ని సేవలకు ఉద్యోగులు, అధికారులు లంచం తీసుకుంటున్నారని ఎంతోమంది బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలి కాలంలో తెలంగాణ లో దాడులు పెరిగాయి. ఫిర్యాదు రావడమే ఆలస్యం ..ఎసిబి స్పందించి వలపన్నుతోంది. ఎందరో చిక్కుతున్నారు. మరెందరో తప్పించుకుంటు న్నారు. ప్రజల పన్నులతో జీతాలు పొందుతున్న ఉద్యోగులు ప్రజలకు పనులు చేసి పెట్టకుండా లంచాలు మేస్తున్నారు. రెరా అధికారి బాలకృష్ణ మొదలు అనేకమంది పట్టుబడ్డారు. నీటిపారుదల శాఖలో తిమింగలాలు పట్టుబడ్డాయి. వందలకోట్లు అప్పనంగా సంపాదించినా నాయకులు, ఉద్యోగులు అక్రమాస్తులపై మక్కువ వదలడంలేదు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలో ఎక్కడ చూసినా ఎసిబి కేసులు నిత్యం నమోదవుతూనే ఉన్నాయి. రాజకీయ నాయ కులు, అధికారులు బినామీల పేరుతో ఆస్తులు కూడగడుతున్నారు. పాలకులు, ఉన్నతాధికారులు ఈ విషయాలను పెద్దగా పట్టించుకోకపోవడం గమనార్హం. రాజకీయ నాయకులు కూడా ఆస్తుల వివరాలు ప్రకటించాల్సి ఉన్నా కొందరు మాత్రమే వెల్లడిస్తున్నారు. ఎన్నికల్లో పోటీ చేసే రాజకీయ నాయకులు వారితోపాటు వారి కుటుంబసభ్యుల ఆస్తుల వివరాలు నామినేషన్ సమయంలో అఫిడవిట్‌లో వివరించాల్సి ఉంటుంది. పలు పార్టీల్లో ఉన్న కొందరు రాజకీయ నేతలు ప్రజాప్ర తినిధులు ఎన్నికైన తర్వాత అక్రమార్జనతో కోట్లకు పడుగలెత్తారు. గుత్తేదారుల నుంచి పర్సంటేజీలు మొదలుకొని ప్రభుత్వ, ఆస్తులను ఆక్రమించుకొనే వరకు మరీ అక్రమ సంపాదనకు తెగబడుతున్నారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రతి రిజిస్ట్రేషన్‌కు మామూళ్లు వసూలు చేస్తున్నారని విమర్శలు లేకపోలేదు. ఇది నిజమని తెలిసినా వారిని ఎవరూ అడ్డుకోవడం లేదు.

నిషేధిత ఆస్తులు సైతం అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసి కొందరు కోట్లు సంపాదించిన ఉదంతాలు ఉన్నాయి. ఈ శాఖలో ఉద్యోగుల బదిలీల్లోనూ అక్రమాలకు పాల్పడిన ఉదంతం మనకు తెలిసిందే. నీటిపారుదలశాఖ, రోడ్లు భవనాలశాఖ, పంచాయతీరాజ్‌శాఖ, నగరపాలకసంస్థ, పురపాలకలు, విద్యుత్‌శాఖ పరిధిలో జరిగే ప్రతి పనుల్లో అధికారులు, ఉన్నతాధికారులు, నేతలకు పర్సెంటీజీలు అందుతాయనేది బహిరంగ రహస్యమే. పోలీసుశాఖలో నెలసరి మద్యం మామూళ్లు, కేసుల వ్యవహారాల్లో వసూళ్ల దందా మామూలై పోయిందని బాధితులు వాపోతున్నారు. ఇలా ప్రతిశాఖలోనూ అవినీతి, అక్రమాల పలు పంథాల్లో కొనసాగుతున్న నేపథ్యంలో అధికారులు, ఉన్నతాధికారులు కోట్లకు కోట్లు సంపాదిస్తున్నారు. అక్రమాస్తులు కూడగడితే శిక్ష తప్పదని కోర్టు మరోమారు రుజువు చేసినా అక్రమార్కులు తమ చేతులు తడపనిదే పనులు చేయడం లేదు. మద్య నిషేధ, అబ్కారీ శాఖలో కానిస్టేబుళ్లు మొదలు కొని ఉన్నతాధికారుల వరకు నెలసరి మామూళ్లు పుచ్చుకుంటున్నారు. అక్రమార్కులు ఎంతటి వారైనా శిక్ష తప్పదని రుజువు చేస్తున్నా ఉద్యోగుల తీరు మారడం లేదు. ఇకపోతే నాయకులు కూడా అధికారాన్ని అడ్డుపెట్టుకొని అవినీతికి పాల్పడు తున్నారు.

# అజరామరం.. ఆ గానం!

భారతావనిలో ఎందరో గాయకులు ఉద్భవించారు. ఎందరో అవార్డులు, రివార్డులు అందుకున్నారు. కాని సంగీత ప్రియుల హృదయాలలో సుస్థిర స్థానాన్ని పొందిన ఘనత ఘంటసాల మాస్టారుకే దక్కుతుంది. ప్రముఖ గాయకులుగా, తెలుగు సినీ సంగీత దర్శకులుగా, జైలు కెళ్ళిన స్వాతంత్ర్య సమర యోధులుగా ఎనలేని కీర్తినార్జించిన గాన గంధర్వుడు తెలుగువాడు కావడం గర్వకారణం. 1922 డిసెంబర్ 4న గుడివాడ సమీప చౌటపల్లి గ్రామంలో ఘంటసాల సూర్యనారాయణ, రత్నమ్మలకు జన్మించిన వేంకటేశ్వరరావు నామాంకితుడైన ఘంటసాల, బాల్యం నుండే సంగీతం పట్ల మక్కువ కలిగి ఉన్నారు. కచేరీలలో తండ్రి మృదంగం సహకారం అందించడానికి వెళుతూ, కుమారుడిని భుజంపై ఎత్తుకుని పాటలు పాడుకుంటూ తీసుకెళ్ళేవారు. కచేరీలలో నాట్యం చేస్తూ, బాల భరతుడు అనిపించు కున్నారు, తాము గొప్ప సంగీత విద్వాంసుడు కావాలనే తమ 11వ ఏట మరణించిన తండ్రి ఆకాంక్షను సాకారం చేయ దృఢ సంకల్పులై, ఒకసారి ఒక సంగీత కచేరీలో పోటీపడి ఓటమి చెందగా, పట్టుదల మరింత పెరిగి, గురుకులాలలో చేరి, కట్టుబాట్లకు తట్టుకోలేక తిరిగి వచ్చేసారు. కొందరు విద్వాంసుల ఇళ్ళల్లో బట్టలుతికి, వంటచేసి, సంగీతాభ్యాసం చేసి, తర్వాత తమ దగ్గరున్న నలభై రూపాయల విలువైన బంగారు ఉంగరాన్ని కేవలం ఎనిమిది రూపాయలకే విక్ర యించి, ఆంధ్రరాష్ట్రంలోని ఏకైక సంగీత కళాశాల ఉన్న విజయ నగరానికి చేరుకున్నారు. రోజుకో ఇంటిలో భోజనం చేస్తూ, జోలెకట్టి అడుక్కుంటూ, ఎల్లమ్మ గుడిలో తల దాచుకున్న ఘంటసాలను పట్రాయని సీతారామశాస్త్రి యాదృచ్ఛికంగా చూడడం, తన ఇంట ఉచితంగా శిక్షణ నివ్వడానికి శాస్త్రి అంగీకరించడం ఘంటసాల జీవితాన్ని మలుపు తిప్పిన సంఘటన. పేదవాడైన శాస్త్రి, ఘంటసాలకు మధూకర (ఉంఛ వృత్తి) నేర్పించారు.




## వంటగదికి దూరంగా రానా సతీమణి..

# అత్తమ్మ వంటపై ఆసక్తికర వ్యాఖ్యలు వైరల్!



స్టార్ హీరోల వ్యక్తిగత జీవితాలపై ప్రేక్షకుల్లో ఎప్పుడూ ప్రత్యేక ఆసక్తి ఉంటుంది. ముఖ్యంగా వారి కుటుంబ జీవితం, రోజువారీ అలవాట్లు, ఇంటి సంస్కృతి వంటి విషయాలు బయటకు వస్తే అవి వెంటనే చర్చనీయాంశంగా మారిపోతాయి. తాజాగా హీరో రానా దగ్గుపాటి భార్య మిహికా బజాజ్ గురించి వెలుగులోకి వచ్చిన కొన్ని ఆసక్తికర విషయాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వ్యాపార కుటుంబానికి చెందిన మిహీక బజాజ్ ఓ సక్సెస్‌ఫుల్ ఎంటర్‌ప్రెన్యూర్. ఆమె నిర్వహిస్తున్న అనే ఈవెంట్ మేనేజ్‌మెంట్ మరియు డెకర్ సంస్థ ద్వారా మంచి గుర్తింపు సంపాదించారు. క్రియేటివిటీ, బిజినెస్ మైండ్‌తో ఆమె తనకంటూ ప్రత్యేక స్థానం ఏర్పరుచుకున్నారు. అయితే ప్రొఫెషనల్‌గా ఎంత బిజీగా ఉన్నప్పటికీ, వ్యక్తిగత జీవితంలో మాత్రం చాలా సింపుల్‌గా ఉండటం ఆమె ప్రత్యేకత. ఇటీవల ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో మిహీక తన వ్యక్తిగత జీవితంపై ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. పెళ్లికి ముందు అప్పుడప్పుడు వంట చేసేదాన్నని చెప్పిన ఆమె, పెళ్లి తర్వాత మాత్రం కిచెన్ వైపు వెళ్లాల్సిన అవసరం రాలేదని నవ్వుతూ వెల్లడించారు. దీనికి కారణం తన అత్తమ్మ వంట ప్రతిభ అని పేర్కొన్నారు. "అమ్మ చాలా బాగా వంట చేస్తారు" అని చెప్పిన ఆమె, అత్తమ్మను 'అమ్మ' అని పిలుస్తానని చెప్పడం అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ వ్యాఖ్యలు చూస్తే ఆమెకు అత్తమామలతో ఉన్న అనుబంధం ఎంత బలంగా ఉందో స్పష్టమవుతోంది.

ఇంకావంటల విషయానికి వస్తే, తనఅత్తమ్మ చేసిన మటన్ కర్రీ తనకు ఎంతో ఇష్టమని మిహీక తెలిపారు. తన జీవితంలో అంత రుచిగా మటన్ ఎప్పుడూ తినలేదని చెప్పడం విశేషం. సాధారణంగా సెలబ్రిటీ లు ఫిట్‌నెస్, డైట్‌లపై దృష్టి పెట్టే ఈ కాలంలో, ఇలాంటి హోమ్ ఫుడ్‌పై ఆమె చూపిన ప్రేమ అభిమానుల్లో ఆసక్తి కలిగిస్తోంది. గ్లామర్ ప్రపంచంలో ఉన్నప్పటికీ, కుటుంబ విలువలు, అనుబంధాలకు ప్రాధా న్యం ఇస్తున్న జంటగా రానా-మిహీక నిలుస్తున్నారు. వారి దాంపత్య జీవితం కేవలం స్టార్డమ్‌కే పరిమితం కాకుండా, సాదాసీదా కుటుంబ జీవనశైలిని ప్రతిబింబిస్తోందని చెప్పాలి.

# కేసీఆర్‌ని పొగుడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై మధుప్రియ సంచలన వ్యాఖ్యలు..



తెలంగాణ జానపద గీతాలకు ప్రాణం పోసిన గాయని మధుప్రియ మరోసారి వార్తల్లో నిలిచారు. ఈసారి తన పాటలతో కాదు, రాజకీయ వ్యాఖ్యలతో చర్చనీయాంశంగా మారారు. జగిత్యాలలో నిర్వహించిన బీఆర్ఎస్ బహిరంగ సభలో పాల్గొన్న ఆమె మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై తన అభిమానాన్ని వ్యక్తం చేస్తూనే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. జగిత్యాలలో జరిగిన 'కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ'లో మధుప్రియ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సభకు హాజరైన వేలాది మంది ప్రజలను ఆమె తన జానపద గీతాలతో ఉర్రూతలూగించారు. ముఖ్యంగా కేసీఆర్ నాయకత్వాన్ని కీర్తిస్తూ "మళ్లీ బాపు రావాలి.. మళ్లీ కేసీఆర్ పాలన రావాలి" అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు సభలో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.సభ అనంతరం మీడియాతో మాట్లాడిన మధుప్రియ, "ఎవరు ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా తెలంగాణ ప్రజలకు కేసీఆర్ అంటే ఒక ఎమోషన్. రాష్ట్ర సాధనలో ఆయన పోషించిన పాత్రను ఎవరూ చెరిపివేయలేరు" అని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ కాలం నుంచి కేసీఆర్‌తో తనకు ఉన్న అనుబంధాన్ని ఆమె గుర్తు చేసుకున్నారు. ఇక ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. "కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో రైతుల సమస్యలు పెరిగాయి. కూల్చివేతలు ఎక్కువయ్యాయి. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే తెలంగాణ బాగుంది. అందుకే మళ్లీ ఆయనే అధికారంలోకి రావాలి" అని ఆమె అభిప్రాయపడ్డారు. అలాగే "నేను ఎప్పుడూ కేసీఆర్ పక్షమే ఉంటాను. రేవంత్ రెడ్డి అడిగినా కూడా నేను వారి కోసం పాటలు పాడను" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మధుప్రియ ప్రస్థానం విషయానికి వస్తే, పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన ఆమె చిన్న వయసులోనే జానపద గీతాలతో మంచి గుర్తింపు సంపాదించారు. 'ఆడపిల్లనమ్మ నేను ఆడపిల్లనాని' పాటతో తెలుగు రాష్ట్రాల్లో ఓవర్‌నైట్ స్టార్‌గా మారారు. ప్రజాకళాకారుడు గద్దర్‌తో వేదికలు పంచుకోవడం ఆమెకు మరింత గుర్తింపునిచ్చింది. తరువాత సినీరంగంలోకి అడుగుపెట్టి పలు సూపర్ హిట్ పాటలతో తన ప్రతిభను చాటుకున్నారు. ముఖ్యంగా 'వచ్చిండే' పాటతో ఆమె కెరీర్‌కు కీలక మలుపు వచ్చింది. ఆ తర్వాత అనేక సినిమాల్లో పాటలు పాడుతూ తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. అలాగే బిగ్ బాస్ సీజన్-1లో పాల్గొని ప్రేక్షకులను అలరించారు. ఇటీవల కాళేశ్వర ఆలయంలో పాట చిత్రీకరణ వివాదంతో కూడా వార్తల్లో నిలిచిన ఆమె, ఇప్పుడు రాజకీయ వ్యాఖ్యలతో మరోసారి హాట్ టాపిక్‌గా మారారు.


# నటనలో దిట్ట.. సంస్కారంలో సున్నా

## ప్రకాశ్ రాజ్‌పై నటుడు నాగ మహేశ్ విమర్శనాస్త్రాలు..!



వెండితెరపై నవరసాలను పండించే ప్రకాశ్ రాజ్, నిజ జీవితంలో మాత్రం కేవలం 'విద్వేషం' అనే రసాన్నే నమ్ముకున్నారని నటుడు నాగ మహేశ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "జస్ట్ ఆస్కింగ్" అంటూ ప్రశ్నించే నెపంతో ఆయన హిందూ ధర్మాన్ని, కోట్లాది మంది ఆరాధ్య దైవమైన శ్రీరాముడిని కించపరచడం హేయమని మండిపడ్డారు. ప్రకాశ్ రాజ్ తన తల్లి నమ్మకాన్ని గౌరవిస్తూ చర్చికి వెళ్లినప్పుడు అందరూ ఆయన్ని సంస్కారవంతుడిగా చూశారని, కానీ అదే వ్యక్తి శ్రీరాముడిని అవహేళన చేసినప్పుడు ఆయనలోని సంకుచిత బుద్ధి బయటపడిందని వ్యాఖ్యానించారు. నాస్తికత్వం అంటే దేవుడిని నమ్మకపోవడం మాత్రమే కానీ... ఇతరుల నమ్మకాలను కించపరచడం కాదని హితవు పలికారు. లక్ష్మణుడిని రాముడు 'లక్కీ' అని పిలుస్తాడని, రావణుడి తోటలో పండ్లు దొంగిలించారని, దానికి శూర్పణఖ జీఎస్టీతో బిల్లు వేసిందంటూ ప్రకాశ్ రాజ్ చేసిన వెకిలి వ్యాఖ్యలు ఆయన ఉన్మాదానికి పరాకాష్ఠ అని ఎండగట్టారు. రాముడు ఉత్తరాది వాడని, రావణుడు దక్షిణాది వాడని ప్రకాశ్ రాజ్ చేస్తున్న ప్రచారం ప్రాంతీయ విద్వేషాలను రగిల్చే కుటిల ప్రయత్నం అని విమర్శించారు. ప్రధాని మోదీ, బీజేపీపై ఉన్న వ్యక్తిగత వ్యతిరేకతను ప్రకాశ్ రాజ్ ఒక మతంపై ద్వేషంగా మార్చుకుంటున్నారని, ఇది ఆయన వినాశనానికే దారితీస్తుందని నాగ మహేశ్ హెచ్చరించారు.

# ప్రియుడి దర్శకత్వంలో సినిమా?



సినిమాల ఎంపికలో సెలెక్టివ్‌గా ఉంటుంది అగ్ర కథానాయిక శ్రద్ధాకపూర్. వైవిధ్యమైన కథాంశాలను ఎంచుకుంటూ పాత్రల పరంగా కొత్తదనానికి అధిక ప్రాధాన్యతనిస్తుంది. ప్రస్తుతం ఆమె మహారాష్ట్ర నృత్య కళాకారిణి విఠాబాయి బయోపిక్ 'ఈతా'లో నటిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ భామ హిందీలో మరో భారీ ప్రాజెక్ట్‌ను అంగీకరించింది. అమీర్‌ఖాన్ హీరోగా నటించే ఈ చిత్రాన్ని భారత్ పే మనీ రూపకర్త అశ్నీర్ గ్రోవర్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కించబోతున్నారు. విశేషమేమిటంటే.. శ్రద్ధాకపూర్ ప్రియుడిగా ప్రచారంలో ఉన్న ప్రముఖ దర్శకుడు, రచయిత రాహుల్ మోడీ ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు. ఈ చిత్రానికి దర్శకత్వంతో పాటు నిర్మాణ బాధ్యతల్ని కూడా రాహుల్ మోడీ తీసుకున్నారు. శ్రద్ధాకపూర్ కథానాయికగా నటించిన 'తూ ఝూఠీ మే మక్కర్' చిత్రానికి రాహుల్ మోడీ రచయితగా పనిచేశారు. ఆ సినిమా షూటింగ్ సమయంలో ఏర్పడిన పరిచయం క్రమంగా ప్రేమగా మారిందని తెలిసింది. గత రెండేళ్లుగా రాహుల్ మోడీతో శ్రద్ధాకపూర్ ప్రేమలో ఉందని బాలీవుడ్ టాక్. ప్రియుడి దర్శకత్వంలో సినిమా కావడంతో శ్రద్ధాకపూర్ ఈ సినిమాకు వెంటనే అంగీకరించిందని సమాచారం. త్వరలో ఈ చిత్రం సెట్స్‌మీదకు వెళ్లనుంది.

# ఆ వివాదంపై క్లారిటీ ఇచ్చిన సాయి పల్లవి..



తెలుగు, తమిళ సినీ ఇండస్ట్రీల్లో స్టార్ హీరోయిన్‌గా ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న సాయి పల్లవి ప్రస్తుతం బాలీవుడ్‌లో కూడా తన సత్తా చాటేందుకు సిద్ధమవుతోంది. ప్రతిష్టాత్మకమైన రామాయణ సినిమాలో సీత పాత్రలో నటిస్తూ బిజీగా ఉన్న ఆమె, తాజాగా నాలుగేళ్ల క్రితం జరిగిన ఒక సంఘటనను గుర్తుచేసుకుంటూ ఆసక్తికర విషయాలు వెల్లడించారు. సాయి పల్లవి మాట్లాడుతూ... సుమారు నాలుగేళ్ల క్రితం తాను ఒక ప్రెస్ మీట్‌లో పాల్గొన్న సందర్భాన్ని వివరించారు. ఆ సమయంలో ఒక రిపోర్టర్ "మీ మలయాళ నటీనటులు తమిళం ఇంతబాగా ఎలా మాట్లాడతారు?" అని ప్రశ్నించారని చెప్పారు. దానికి తాను "నేను తమిళ అమ్మాయిని, మలయాళీని కాదు" అని నిజం చెప్పానని తెలిపారు. అయితే ఆ సమాధానం తర్వాత పరిస్థితులు ఎలా మారాయో చెప్పుకుంటూ సాయి పల్లవి బాధ వ్యక్తం చేశారు. రెండు సంవత్సరాల తర్వాత ఒక పత్రికలో "మలయాళీ అని పిలిచినందుకు సాయి పల్లవికి కోపం వచ్చింది" అనే హెడ్‌లైన్ చూసి తాను షాక్‌కు గురయ్యానన్నారు. తన మాటలను పూర్తిగా తప్పుగా అర్థం చేసుకుని ప్రచారం చేయడం బాధ కలిగించిందని వెల్లడించారు. మరో సందర్భాన్ని కూడా ఆమె గుర్తు చేసుకున్నారు. ఎయిర్‌పోర్ట్‌లో ఒక మహిళ తనతో మలయాళంలో మాట్లాడిన తర్వాత మీకు కోపం వస్తుందేమో" అని చెప్పడంతో తాను ఆశ్చర్యపోయానన్నారు. వెంటనే "నాకు అలాంటి భావం ఎప్పుడూ లేదు అని చెప్పినా, ఆమె నమ్మలేదని తెలిపారు. ఈ సంఘటనలు తనను చాలా బాధపెట్టాయని, తాను చెప్పని విషయాలు తనపై మోపడం సరైంది కాదని అన్నారు. భాషల విషయానికి వస్తే తాను ఎప్పుడూ ఎలాంటి బేధాలు చూపనని సాయి పల్లవి స్పష్టం చేశారు. నా మాతృభాష తమిళం అని మాత్రమే చెప్పాను. దానిని తప్పుగా అర్థం చేసుకున్నారు. నేను ఎప్పుడూ ఏ భాషనూ చిన్నచూపు చూడను అని క్లారిటీ ఇచ్చారు. అలాగే తాను తమిళనాడులోని కోయంబత్తూరులో పుట్టి పెరిగిన విషయాన్ని గుర్తు చేశారు. అందుకే తన మాతృభాష తమిళమని చెప్పానని, అంతేకాని ఇతర భాషలను తిరస్కరించే ఉద్దేశం ఎప్పుడూ లేదని తెలిపారు. ప్రస్తుతం సాయి పల్లవి చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆమె ఇచ్చిన వివరణతో గతంలో వచ్చిన వివాదానికి పూర్తి స్థాయిలో క్లారిటీ వచ్చిందని అభిమానులు భావిస్తున్నారు.

# బాలయ్య సినిమా నుండి నయనతార ఔట్ కాజల్ ఎంట్రీకి రంగం సిద్ధం?

నందమూరి నటసింహం బాలకృష్ణ ప్రస్తుతం తన కెరీర్‌లో గోల్డెన్ ఫేజ్‌ను ఎంజాయ్ చేస్తున్నారు. అఖండ , వీరసింహారెడ్డి , భగవంత్ కేసరి వంటి వరుస విజయాలతో ఆయన స్టార్‌డమ్ మరింత పెరిగింది. ఈ వయసులో కూడా యంగ్ హీరోలకు పోటీగా వరుస సినిమాలను లైన్‌లో పెట్టడం బాలయ్య ప్రత్యేకతగా మారింది. ఇలాంటి సమయంలోనే మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేనితో బాలకృష్ణ మరోసారి జతకట్టడం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన "వీరసింహారెడ్డి" భారీ విజయాన్ని సాధించిన విషయం తెలిసిందే. ఇప్పుడు అదే జోష్‌తో NBK 111" పేరుతో మరో ప్రాజెక్ట్ తెరకెక్కుతోంది. ఈచిత్రం పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్. 1960-70ల కాలంలోనిముంబై నేపథ్యంతో పాటు చారిత్రక అంశాలను మేళవిస్తూ దర్శకుడు పవర్‌ఫుల్ స్క్రిప్ట్ సిద్ధం చేశారు. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సంగీత దర్శకుడు తమన్ మరోసారి బాలయ్య సినిమాకు సంగీతం అందించడం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఈ సినిమాలో హీరోయిన్ ఎంపిక ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మొదట లేడీ సూపర్ స్టార్ నయనతారను ఈ ప్రాజెక్ట్ కోసం ఎంపిక చేసినట్లు వార్తలు వచ్చాయి.

Printed by Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY,
Printed at and Published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY.